

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 14, జూన్ 2025 | 16 పేజీలు


# ఏటిఎంల వద్ద ప్రజలను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్



- డబ్బుల డ్రా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఏసీపీ పండరి చేతన్ నితిన్

16లో

# తహశీల్దార్ బెదిరింపు...




7లో..

## ప్రభాత వార్త ప్రతినిధిపై కేసు పెడతా అని బరితెగింపు

- తన స్థాయి మరుచి నోరు పారేసుకున్న మెజిస్ట్రేట్
- ఏజెన్సీ చట్టాలు ఆ అధికారులకు చుట్టాలా
- అక్రమాల చిట్టా సేకరణ వేగవంతం చేసిన ప్రభాత వార్త
- మరిన్ని ఆధారాలతో త్వరలో కలెక్టర్ ముందుకు
- వార్త కథనంపై సామాన్యుడి ప్రశంసలు...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త : ప్రభాతవార్త దినపత్రికలో శుక్రవారం ప్రచురితమై"రెవెన్యూ తోటలో... అక్రమాల బాట" వార్త కథనం పై జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో తీవ్ర అలజడి సృష్టించినట్టు వినికిడి. ఈ కథనంపై ప్రజలలో విస్తృతమైన చర్చ జరిగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వార్త కథనంపై సామాన్యుల నుండి అభినందనలు వెల్లువెత్తుతుంటే... ఓ తహశీల్దార్ మాత్రం ప్రభాతవార్త క్రైమ్ బ్యూరోని చరవాణిలో కేసు పెడతా అని బరితెగించి మాట్లాడుతూ బెదిరింపుకి దిగడంతో అవాక్కవడం ఆ మీడియా ప్రతినిధి వంతయింది
















## హాస్టల్లో ప్రవేశాలు సద్వినియోగంచేసుకోవాలి

*నర్మెట, జూన్ 13 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు హాస్టల్ వార్డెన్ సంజీవ కోరారు.



పరిసర గ్రామాలలోని మూడవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఈ వసతి గృహంలో ప్రవేశాలు పొందవచ్చు అని అన్నారు. వసతి ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, దుప్పట్లు, ట్రంకు పెట్టె, యోగాతో పాటు క్రీడా వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు ఈఅవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9490217565 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## అంకితభావంతో పనిచేయాలి

### - జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి

*నర్మెట, జూన్ 13 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి హాజరు శాతాన్ని పెంచాలని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులకు కీలకపాత్ర అనే జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూ రాణి అన్నారు. బొమ్మకూర్ ప్రాథమిక



పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బడిబాట అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థినిలు బోనాలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం బడిబాట అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవప్రదమైనదని, దేశానికి మూల స్తంభాలైన భావిభారత్ పౌరులు అందించడం ఉపాధ్యాయ వృత్తులతోనే సాధ్యమని అన్నారు. ఆమె వెంట ఎంఈఓ మడిపల్లి ఐలయ్య కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎస్ కమల, నీలం వేణు,హెచ్ఎం మెరుగు రామరాజు, ఏపీ చైర్మన్ రేణుక, కార్యదర్శి సుజాత, ఉపాధ్యాయులు కృష్ణవేణి, అంకంరాజ్కిరణ్, ఆరోగ్యమ్మ, పిఆర్పి రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ వైజ్ బ్యాక్‌లాగ్ పేపర్లను క్లియర్ చేసుకునే చివరి అవకాశం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలలో అండర్ గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రొఫెషనల్ నాన్‌ప్రొఫెషనల్ కోర్సులు (సెమిస్టర్ వైజ్) పూర్తి చేసి, బ్యాక్‌లాగ్ ఉన్న అభ్యర్థులకు 2025-26 విద్యాసంవత్సరంలో తమ బ్యాక్‌లాగ్ పేపర్లను క్లియర్ చేసుకునేందుకు చివరి అవకాశం ఇవ్వడం జరిగింది అని తెలియచేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులులో పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం, అండర్ గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రొఫెషనల్ నాన్‌ప్రొఫెషనల్ కోర్సులు (సెమిస్టర్ వైజ్) పూర్తి చేసి, బ్యాక్‌లాగ్ ఉన్న అభ్యర్థులు తమ థియరీ పేపర్లు, ప్రయోగ పరీక్షలు, ప్రాజెక్ట్ వర్క్, సెమినార్లు పూర్తి చేసుకోవచ్చు అని. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి అని తెలిపారు.

**- ఈనెల16నుంచి స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు..:**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్‌ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) అధ్వర్యంలో ఈనెల16 వ తేది నుంచి 40రోజుల పాటు ప్రతీరోజు సాయత్రం 4.30 నిమిషాల నుంచి 6.00గంటల మధ్య విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగంలో స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్మెంట్" తరగతులు నిర్వహిస్తునట్టు సెల్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ విద్యార్థులు రూపాయలు 200/ నమోదు రుసుము, ఇతరులు రూపాయలు1500/ యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ నాన్ యూనివర్సిటీ ఫండ్ అకౌంట్" లో చెల్లించి తరగతులు హాజరుకావచ్చు అని తెలియచేశారు.

## వ్యవసాయం సాగులో రైతులు మెలుకువలు పాటించాలి

*పర్వతగిరి, జూన్ 13, ప్రభాతవార్త*

వ్యవసాయం సాగులో రైతులు మెలుకువలను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.జీ.సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం, ఏనుగల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో




వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా.జీ.సంతోష్‌కుమార్, యస్.సౌజన్య, వ్యవసాయ విస్తరణ యస్.రాజేష్‌లు మాట్లాడుతూ వ్యవసాయంలో యూరియాను ప్రతి పంటకు శాస్త్రీయంగా నిర్ణయించిన మోతాదులోనే వేసుకోవాలని నిర్ణయించిన మోతాదుకు మించి అధికంగా వేయడం వలన పంట నష్టంతో పాటు పర్యావరణం, భూమికి హాని కలుగుతుందని తెలియజేశారు. అధిక యూరియా వేయడంతో పంటకాలం పెరగడం, పురుగుల ఉధృతి అధికంగా ఉండడం. గాలి బలంగా వీచినప్పుడు పైరు నేలరాలడం, రైతులు సాగు ఖర్చులు పెరగడం వంటి నష్టాలుంటాయి. వ్యవసాయంలో నీటిని సమర్ధవంతంగా ఎలా వాడుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో రసాయనాల వినియోగంను తగ్గించి ఇతర విధానాల ద్వారా పంట మార్పిడి పద్దతులను అనుసరించడం, వేపకషాయాలను, వినియోగించడం, పంట చుట్టు బంతిపూలను పెంచడం వంటి పద్దతుల ద్వారా పురుగుల ఉధృతిని తగ్గించడంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా.యస్. సౌజన్య మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొన్నప్పుడు రశీదులను తీసుకోవాలని, వాటిని జాగ్రత్తగా వాడుకోవాలని తెలియేశారు. ఈ రశీదులను ప్రకృతి విపత్తుల ద్వారా పంట నష్టం జరిగినప్పుడు భీమా పొందుకు అవసరం అవుతాయి. నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు పురుగుమందులు, కొనుగోలు చేసినప్పుడు రశీదులతో విక్రేత వద్ద ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రధానమంత్రి బీమా యోజన క్రింద క్లెయిం చేయడానికి రశీదులు అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని సాగులో వారికి ఎదురవుతున్న సమస్యలను శాస్త్రవేత్తలు, అధికారులతో చర్చించారు. శాస్త్రవేత్తలు, అధికారులతో పాటు బీఎస్సీ అగ్రిక్చర్ విద్యార్థులు సాయిలక్ష్మి, సాయిప్రణీత్ పాల్గొన్నారు.

## ఈసారైనా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తారా!

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకి ఈ విద్యా సంవత్సరం నుండైనా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ విద్యార్థులకి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి విద్యా సంవత్సరంలో బిసి విద్యార్థులకి పూర్తి ఫీజులు చెల్లించలేదని, కనీసం ఈ విద్యా సంవత్సరం నుండైనా ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకి ర్యాంక్ తో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బిసి విద్యార్థులకి కేవలం 35వేల రూపాయల ఫీజులను మాత్రమే ప్రభుత్వం చెల్లించట వలన బీసీ విద్యార్థులకు ఫీజుల చెల్లింపు ఆర్థిక భారంగా మారింది. పూలే విదేశీ విద్యా జ్యోతిపథకం ద్వారా బీసీ విద్యార్థుల లబ్ధిదారుల సంఖ్యను కూడా పెంచకుండా బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని అభిప్రాయపడినారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ ఆలుగోజు శ్రీలత, డాక్టర్ సునీత, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ తండు నాగయ్య, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇదెక్కడి సామాజిక న్యాయం..!

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

సామాజిక న్యాయం చాటున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఆభిప్రాయపడినారు. ఆర్ట్స్ కళాశాల లో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు మంత్రివర్గంలో మూడు మంత్రి పదవులు మాత్రమే (20 శాతం) కేటాయించటం అవి కూడా ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించినారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకి నాలుగు మంత్రి పదవులు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు మంత్రి పదవులు మాత్రమే కేటాయించటం సామాజిక న్యాయమేనా అని ప్రశ్నించారు. బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదించి బిల్లు పెట్టి శాసనసభ ఆమోదంతో కేంద్రానికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు ప్రకారంగా మంత్రివర్గంలో ఏడు మంత్రి పదవులను ఎందుకు కేటాయించలేదు? ఇవ్వకుండా ఏ చట్టాల అడ్డుపడ్డాయో చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పులతడక లాంటి కుల గణన, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా మోసం చేయటం, హామీ ఇచ్చి శాసనసభ ఎన్నికలలో సీట్లు కేటాయించకపోవడం, పూలే విదేశీ విద్యా జ్యోతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యను పెంచకపోవడం, సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవటం సామాజిక న్యాయమా సామాజిక మోసమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి విషయంలో బీసీలను మభ్యపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ ఎర్రబోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మిస్తే నేరుగా జైలుకే

### -తహసీల్దార్ కే.రాజ్‌కుమార్

*సంగెం, జూన్ 13, ప్రభాతవార్త*

ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మిస్తే నేరుగా జైలుకు వెళ్లడం తప్పదని సంగెం మండల తహసీల్దార్ కే.రాజ్‌కుమార్ తెలిపారు. సంగెం మండల పరిధిలో గల తీగరాజుపల్లి గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సుల్లో భాగంగా సంగెం మండల పరిధిలోని రెవిన్యూ గ్రామం తీగరాజుపల్లిలో ఇంచార్జి డిప్యూటి తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి సమావేశానికి మండల తహసీల్దార్ కే.రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకు గత ప్రభుత్వంలో ఉండబడిన దరణి పోర్టల్, నేటి భూభారతికి ఉండే తేడాలపై రైతులకు తహసీల్దార్ రైతులకు అత్యంత క్లుప్తంగా వివరించారు. ఇందులో పట్టా భూమి, ఇనాము, లామిని, సీలింగ్ వారసత్వం, భాగాల పంపకం, సాదాబైనామా, కొనుగోలు, రిజిస్ట్రేషన్, దానం, బహుమతులు, తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. సోమ్లాతండా, తీగరాజుపల్లి, కొత్తగూడెం గ్రామ రైతులు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై తహసీల్దార్‌కు తమ సమస్యలను వివరించారు. గత ప్రభుత్వంలో సాదాబైనామాలో దరఖాస్తు చేసుకున్న వారు ఆనాడు ప్రభుత్వం సాదాబైనామా నిలిపివేయగా మళ్లీ తిరిగి ఆయా గ్రామాల రైతులు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు అత్యధికంగా చేసుకోవడం గమనార్హం. అనంతరం స్థానిక తీగరాజుపల్లి గ్రామంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా సర్కిల్‌లోని 563 సర్వే నెంబర్‌లో ఒక ఎకరా 23 గుంటల భూమి ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో ఇటీవల స్థానిక గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఇల్లు నిర్మాణం కోసం ముగ్గుపోయడంతో స్థానిక గ్రామస్తులు ఆగ్రహంతో ఉన్నారు. ఈ సందర్భంగా భూభారతి సమావేశంలో స్థానిక గ్రామస్తులు ఇండ్ల నిర్మాణం కట్టడాలను ఆపివేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వారిని ఉపేక్షించేది లేదని ఇల్లు నిర్మాణాలు కాని ఇతర కట్టడాలు కాని చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చట్టపరంగా నేరుగా జైలుకు పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అదేవిధిగా చిరు వ్యాపారుల పేరుతో చిన్న చిన్న షాపులు పెట్టుకుంటూ వాటి షాపుల చుట్టు అక్రమంగా గోడలు నిర్మాణం చేపడుతూ ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తే వారిని అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటామని వారికి ఏ రాజకీయ నాయకులు అండగా ఉన్నా ప్రభుత్వ భూమి యాక్టు ప్రకారంగా వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షలు విధిస్తామని వారు జైలుకు పోవడం తప్పదని మరోసారి వారిని హెచ్చరించారు. ఈ భూభారతి సమావేశంలో మండల రెవిన్యూ అధికారి శారద, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మాజీ సర్పంచ్ కరుగుత్తు రమాగోపాల్, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, ఇల్ల నిర్మాణాల కట్టడాలపై వినతిపత్రం అందించిన వారిలో సంగెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.పాషా, స్థానిక కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఇటుకాల రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల బక్కయ్య, కరుజుగుత్త గోపాల్, చిన్నగోపాల్, స్థానిక మాజీ సోషల్ మీడియా ఇంచార్జి సోలగూడి ప్రమోద్, స్థానిక నాయకులు రంగరాజు మహేష్‌చంద్ర, సన్ని, ఇటుకాల సుమన్, ముత్యాల సమ్మయ్య, ఇందిరమ్మ కమిటి మెంబర్లు మైనాల రవీందర్, సోలగూడి ప్రవీణ్, ఇటుకాల రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

### జిల్లా విద్యాధికారి వాసంతి

*పరకాల జూన్ 13 (ప్రభాత వార్త)*

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులను కల్పించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి వాసంతి అన్నారు. పరకాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాసం , స్త్రీ




ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయని ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు.పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ అందించడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సుదర్శన్ రెడ్డి , పరకాల ఆర్డీఓ నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మండల విద్యాశాఖాధికారిని రమాదేవి, బాలికల పాఠశాల ప్రధా నోపాధ్యాయులు మధు, మాజీ కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి , ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులు, సి.అర్.పి లు , మండల విద్యావనరుల సిబ్బ ంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*జూన్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ భద్రకాళి అమ్మవారిని



శుక్రవారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు.

## ఊగ మునితను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 13*

నేడు రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన మండల మహిళా



అధ్యక్షురాలు ఊగ మునిత గారి, మామయ్య ఉగా ఎల్లయ్య గారు,ఆనారోగ్యంతో మరణించగా వారి పార్ధివ దేహానికి పువ్వుల మాలలు వేసి నివాళులర్పించి,ప్రగాడ సానుభూతి తెలిపిన ..గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి.ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో,బ్లాక్ అధ్యక్షులు మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దామెరలో సామూహిక అక్షరభ్యాసం....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలం దామెర గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు ఈ




కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర తిరుపతి సంయుక్తంగా ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈఓ సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర తిరుపతి ఉపాధ్యాయులు రాజేశ్వరి జయప్రద మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఆదాం అంగన్వాడి టీచర్ ప్రేమలత, లక్ష్మి ్మ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు మహిళల జలాభిషేకం

*పాలకుర్తి, జూన్ 13 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం దుబ్బతండ (ఎస్పి) శివారులో వర్షాలు కురవాలని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దుర్గమ్మ ఆలయం బొడ్రాయి శివారులోని గ్రామదేవతలకు బిందెలతో జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు. వర్షాలు సకాలంలో కురవాలని, వరణదేవుడు కరుణించాలని వేడుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తండా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రౌడీ షిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

*జూన్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ పిఎస్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లందర్ని పోలీస్ స్టేషన్




పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇస్తూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం, కలిగించిన ఊరుకునేది లేదని, భూతగాదాలకు తల దూర్చవద్దని సరైన నడవడికతో ఉండాలని హనుమకొండ పోలీస్ స్టేషన్ కు నూతన సి ఐ గా బాధ్యతలు స్వీకరించిన మచ్చ శివకుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. కౌన్సిలింగ్ కి రాని రౌడీషీటర్ల పేర్లు ఐడెంటిఫై చేసుకొని మరోకసారి కౌన్సెలింగ్ ఇస్తామని తెలిపినారు.

## డబ్బు కోసం మేనత్తను హతమార్చిన మేనల్లుడు

### మధ్యానికి అలవాటు పడి దొంగతనం

### అరెస్ట్ చేసి చోరీ సోత్తును ఛేజించిన గీసుగొండ పోలీసులు

*వరంగల్ క్రైం జూన్ 13 ప్రభాతవా*

మ్తద్యానికి అలవాటు పడి డబ్బు కొసం మేనత్తను హత్యచేసి ఒంటి మీది నగలను చోరీ చేసిన మేనల్లుడిని గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి 18లక్షల విలువగల 170గ్రాముల బంగారం, 34గ్రాముల వెండి అభరణాలతో పాటు పదివేల రూపాయల నగదు, ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, ఈ నెల 7వ తారీఖున గీసుగొండ మండలం, స్థంబాలపల్లి గ్రామానికి చెందిన కొచన స్వరూప వయస్సు 70 సంవత్సరాల వృద్దురాలిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లుగా మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డిసిపి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు మృతురాలి మేనల్లుడు వరంగల్ మట్టెవాడ ప్రాంతం, రాజీవ్ కాలనీలో నివాసం వుండే రేకులపెల్లి ప్రణయ్ పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ కావడంతో పోలీసులు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి గీసుగొండ పోలీస్ స్టేషన్ తరలించి విచారించారు. నిందితుడు ప్రవైయిట్ ఉద్యోగాన్ని చేస్తూ వచ్చిన జీతంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడు. తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో గీసుగొండ, మట్టెవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున మొత్తం నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. నిందితుడి అప్పులు తీరక పోవడంతో ఈ క్రమంలో గీసుగొండ స్థంబాలపల్లి గ్రామంలో ఒంటరిగా నివాసం వుంటున్న మృతుర్కాలెన తన మేనత్తపై నిందితుడి దృష్టి పడి ఈ నెల 7న తన మేనత్త వద్దకు వస్తున్నట్లుగా సమచారం ఇచ్చిన నిందితుడు స్థంభంపల్లికి వెళ్ళే క్రమంలో ఓ మద్యం దుకాణంలో రెండు బీరు సీసాలను కొనుగోలు చేసి అదే రోజు సాయంత్రం చేరుకున్నాడు. నిందితుడు మేనత్తతో కలిసి మద్యం సేవించిన అనంతరం మృతురాలి ఇంటిలోనే నిద్రించాడు. మృతుర్కాలెన మేనత్త గాడ నిద్రపోతున్నది అని నిర్థారించుకున్న నిందితుడు వ్యాయామం సామగ్రి అయిన డంబెల్‌తో మేనత్త తలపై కొత్తడంతో మృతురాలు స్వరూప సంఘటన స్థలంలోనే మరణించింది. మృతురాలి ఒంటిపై వున్న బంగారు అభరణాలతో పాటు ఇంటిలోని వెండి సామాను, కొంత డబ్బును దోచుకొని వెళ్ళాడు. అనంతరం నిందితుడు హత్య చేసే క్రమంలో తన చేతికి గాయం కావడంతో వరంగల్‌లోని యం.జి.యం వెళ్ళి చేతికి చికిత్స చేయించుకున్నట్లుగా అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ కబరిచన గీసుగొండ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని డిసిపి అభినందించారు.



## విజయవంతంగా ముగిసిన తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కామ్ క్రీడోత్సవాలు

### వరంగల్ సర్కిల్ కు బాల్ బ్యాడ్మింటన్ లో ప్రథమ స్థానం , కబడ్డీలో ద్వితీయ స్థానం

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్లో బాల్ బ్యాట్మెంటన్ కబడ్డీ క్రీడా ప్రాంగణాలలో తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కం ఆధ్వర్యంలో వరంగల్ సర్కిల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు శుక్రవారం రోజు సాయంత్రం ముగింపు కార్యక్రమం విజయవంతంగా జరిగింది ఈ క్రీడోత్సవాలు రెండు రోజులుగా సాగి కబడ్డీలో 12 టీంలు బాల్ బ్యాడ్మింటన్ లో 9 టీములు పాల్గొన్నాయి ఈ క్రీడోత్సవాలలో వివిధ జట్లు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి బాల్ బ్యాట్మెంటన్ లో వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో మహబూబ్ నగర్ జట్టు ద్వితీయ స్థానంలో నల్గొండ జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి అదే విధంగా కబడ్డీలో నల్గొండ ప్రథమ స్థానం వరంగల్ నిజామాబాద్ తృతీయ స్థానంలో నిలిచాయి ఈ జట్లకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ట్రాన్స్కో సంస్థల డైరెక్టర్ అశోక్ కుమార్ పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సర్కిల్ కౌన్సిల్ డైరెక్టర్ మధుసూదన్ రావు తోపాటు వరంగల్ హనుమకొండ టీలు సిబ్బందితోపాటు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేశారు






## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి

### విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆహ్వానం

మల్హార్ రావు, జూన్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందవలసింది గా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 2025 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించారని జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారని 8 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ లో మంచి ర్యాంకు సాధించారని తాడిచెర్ల కళాశాలలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన విద్య బోధన అధ్యాపకులచే నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థినులకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత పాఠ్య పుస్తకాలు, స్కాలర్షిప్ల పంపిణీ జరుగుతుందని విద్యార్థులు ఇంతకుముందు వార్షిక పరీక్షలు రాయడానికి సుదూర ప్రాంతమైన కాటారం వెళ్లవలసి వచ్చేదని కానీ2025 మార్చి పబ్లిక్ పరీక్షల నుండి తాడిచెర్ల కళాశాలలోనే ప్రయోగ మరియు వార్షిక పరీక్షల సెంటర్ ఏర్పాటయిందని విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాడిచెర్ల కళాశాలలో అడ్మిషన్ తీసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయదేవి కోరారు. తాడిచెర్ల కళాశాలలో అడ్మిషన్లకై ఈ క్రింది నంబర్లను సంప్రదించాలని కోరారు 9000499156,9849468236..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

మల్హార్ రావు, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో పింగిలి రమాదేవి బాపు ఏకైక పుత్రుడు వంశీ రిబిక రిసెప్షన్ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేడుకల్లో గ్రామ శాఖ అధ్యక్షులు నారా రమేష్, గ్రామ శాఖ యూత్ ఉపాధ్యక్షుడు నారా రవికుమార్ మరియు సీనియర్ నాయకులు జోడుచంద్రు జోడు మహేందర్ నార సమ్మయ్య నారా రామచంద్రు మంత్రి చినరాజ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహ అధ్యాపకుడిని సత్కరించిన పాలిటెక్నిక్ సిబ్బంది

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాల కాటారంలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల అధ్యాపకులు మండల రవీందర్ రెడ్డిని రిప్రసెంటేషన్ ఆఫ్ చైల్డ్ అండ్ ఫ్యామిలీ ఇన్ ద సెలక్టెడ్ వర్క్స్ ఆఫ్ సుధ మూర్తి అన్న ప్రత్యేక అంశంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా సహచర అధ్యాపక బృందం కళాశాల సిబ్బందిని ఘనంగా సత్కరించి అభినందించినట్లు తెలిపారు. సత్కార కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, మెకానిక్ ఇంజనీరింగ్ విభాగం శాఖాధిపతి శివ నందిని. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖాధిపతి రవి కిరణ్, కళాశాల కార్యాలయ సిబ్బంది, వర్క్‌షాప్ సిబ్బంది అంతా ఘనంగా సత్కరించి అభినందించారు.

# పుట్ట మధుకు రాజకీయ భిక్షపెట్టిందే దుద్దిళ్ల కుటుంబం

**-శ్రీనుబాబుకు పదవి వస్తే వణుకు పుడుతుందా..!**

**-మతి భ్రమించి కాంగ్రెస్‌పై అర్థరహిత ఆరోపణలు**

**-కుటుంబ పాలన ఎవరిదో మంథని ప్రజలకు తెలుసు..**

**-మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త



కమాన్ పూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు పుట్ట మధుకర్ గురువారం పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పైన, కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వెల్లడించారు. వారు గురువారం మాట్లాడిన తీరు చూస్తుంటే వారికి మతిభ్రమించి మాట్లాడినట్టుగా స్వయంగా కనబడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను బానిసలు అని సంబోధిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రీధర్‌బాబు ఏ పదవులు ఇవ్వడం లేదు అని, వారు వారి కుటుంబ సభ్యులు పదవులను అనుభవిస్తున్నారని, వారు మాట్లాడిన తీరు చూస్తుంటే నవ్వొస్తుందని, కుటుంబ పాలన ఎవరిదో మంథని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని, అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, మీ భార్య మున్సిపల్ చైర్మన్‌గా, మీ అల్లుళ్ళు ఒక్కోక మండలంలో రాజ్యమేలిన విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏదైతే కాంగ్రెస్ సీనియర్ నాయకులు అని చెప్పిన వ్యక్తులు ఉన్నారో వారు కాంగ్రెస్ పార్టీలో రకరకాలుగా పదవులు అనుభవించిన వారు ఉన్నారని హితవు పలికారు. అంతేతప్ప ఏ ఒక్కరు కూడా పదవులు లేకుండా ఉన్న చరిత్ర లేదని గుర్తు చేస్తూ, నీకు కూడా రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు అన్న విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని వారు హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన నాయకులకు గాని కార్యకర్తలకు గాని పదవులు ఇచ్చిన చరిత్ర లేదని, గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవులు ఏ వర్గానికి చెందిన నాయకులు అనుభవించారో గుర్తు తెచ్చుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. గత 25సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం మంథని నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసినటువంటి శ్రీనుబాబుని వారు చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం వారికి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పిస్తే మీ వెన్నులో వణుకు పుడుతుందా అని ప్రశ్నిస్తున్నామన్నారు. శీనుబాబుకి పదవి వస్తే రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో పుట్టగతులు ఉండవని భయంతో మీరు మాట్లాడుతున్నారని మాకు అర్థం అవుతుందని, మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి కార్యకర్తల గురించి మాట్లాడే ముందు మీ పార్టీలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి అనేకమందిని మీరు టిఆర్ఎస్ పార్టీకి వచ్చిన తర్వాత మీరు ప్రభుత్వంలోకి ఏర్పడిన తర్వాత వారిని అనగదొక్కిన చరిత్ర మీదని అన్నారు. మీ పార్టీలో ఏ ఒక్క బహుజనులకు పదవులు ఇచ్చిన చరిత్ర మీకు లేదని ఈ సందర్భంగా తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులందరికీ శ్రీధర్‌బాబు, శీనుబాబులు సముచిత స్థానం కల్పిస్తూ వారికి ఉన్నత పదవులు ఇస్తున్నారని తెలియజేస్తూ, ఇలాంటి వాక్యాలు శ్రీధర్‌బాబు పైన శ్రీనుబాబు పైన, దుద్దిల్ల కుటుంబం పైన ఇలాంటి వాక్యాలు ఇంకోసారి చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మీ ఇంటిని ముట్టడించడానికి కూడా వెనకాడ బోమని హెచ్చరిస్తూ ఖబర్దార్ పుట్ట మధు అని వాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ జడ్పీటీసీ ఆంగోత్ సుగుణ, మాజీ సర్పంచ్ తేప్పల దేవేందర్ రెడ్డి ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుజాడి మహేశ్వరి, దబ్బెట రాజేష్, కొట్టె ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు నవీన్ రావు, అంగజాల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టే శ్రీహరి, భూపెల్లి రాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, చీటూరి మహేష్ గౌడ్, కడారి విక్రమ్, శ్రీధర్, మేడిపల్లి కిరణ్, సుందిళ్ల ప్రభుదాస్, కర్క ఉమా శంకర్, బానోత్ రాజు నాయక్, కుమార్ యాదవ్, జాడి రాజేష్, ఎండి బషీర్ ఖాన్, కొట్టే జనార్ధన్, బీరెల్లి మహేష్, కొట్టే రామ్, గోనె మహేష్, కొండగొర్ల రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న భూ భారతి దరఖాస్తులు

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త

కాటారం మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. శుక్రవారం కాటారం మండలంలోని కొత్తపల్లి, మల్లారం గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా కొత్తపల్లి 130, మల్లారం 230 మొత్తం కలిపి 360దరఖాస్తులను రైతుల వద్ద నుండి స్వీకరించినట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో సాధ్యసాధ్యాలను చూసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 16వ తేదీన మేడిపల్లి, ఒడిపిలవంచ గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇట్టి రెవెన్యూ సదస్సులను సంబంధిత గ్రామాలలో ఉన్న రైతులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో వారితో పాటు భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలకు పుట్ట దంపతుల పరామర్శలు

### -శుభకార్యాల్లో పాల్గొన్న పుట్ట మధు దంపతులు

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్-శైలజ దంపతులు పరామర్శించారు. కాటారం మండలంలో మాజీ ఎంపిటీసీ బండం రాజమణి, మండల మహిళా అధికార ప్రతినిధి బొల్లం రజిని, మద్దులపల్లి గ్రామంలో గోమాస మౌనికలు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. అదేవిధంగా బొడ్డు మధూకర్ రస్మిత వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పంతకాని సడవలి, గాలి సడవలి, వంగల రాజేంద్రచారి, జక్కు శ్రావణ్, కొండపర్తి రమేష్, ఉప్పు సంతోష్, శ్రీలక్ష్మి చౌదరి, నాగమణి, దుర్గారాజ్, విక్రమ్, సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపే జాతీయ లోక్ అదాలత్

ప్రభాత వార్తా సుబేదారి:..

జాతీయ వ్యాప్తంగా నిర్వహించబోవుచున్న లోక్ అదాలత్ ను శనివారం రోజున ఉదయం గం.10.00 ని.ల సమయంలో వరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్ చైర్మన్స్ వి.బి.నిర్మలా గీతాంబ మరియు పట్టాభి రామారావు ప్రారంభించుచున్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమీషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, ప్రావీణ్య, ఉభయ జిల్లాల న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొనుచున్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం!!

### రోడ్డుపైనే పేరుకుపోతున్న చెత్తాచెదారం!!

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు, సిబ్బంది

( పరకాల ప్రభాత వార్త)

పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది విఫలమవుతుండటంతో రోడ్లపైనే చెత్తా, చెదారం పేరుకుపోతున్నాయి. ఎప్పటికప్పుడు శుభ్రం



చేయాల్సిన మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో చెత్తాచెదారం నుంచి దుర్గంధభరితమైన వాసన వెదజల్లడంతో పాటు రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన రోడ్డు ప్రక్కనే చెత్తాచెదారం పేరుకుపోయిన దృశ్యం నిత్యం కనిపిస్తూనే ఉంటుంది. పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం చెత్తా, చెదారాన్ని సేకరించి డంప్ యార్డుకు తీసుకువెళ్లాల్సి ఉన్నప్పటికి ఆ దిశగా పనులను చేయకపోవడం వల్ల రోడ్ల ప్రక్కనే చెత్తా, చెదారం పేరుకుపోతున్నాయి. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభం కావడం, వర్షాలు కురుస్తుండడంతో వ్యర్థాలు వర్షపు నీటితో తడిసి దుర్గంధభరితమైన వాసన వెదజల్లడంతో పాటు దోమల బెడద విపరీతంగా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సిబ్బంది పారిశుద్ధ్య నిర్వాహణపై దృష్టి సారించి ఎక్కడా చెత్తా, చెదారం ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అర్హులకు మొండిచేయి..!!!

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పక్షపాతం..!!

### అధికార పార్టీ నేతల ఇష్టారాజ్యం..!!

### ప్రభుత్వ నిబంధనలకు పాతర..

(పరకాల ప్రభాత వార్త)

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే లక్ష యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారు. అంతవరకు భాగానే ఉన్న క్షేత్రస్థాయిలో మాత్రం నేతలు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ అర్హులకు ఇండ్లు రాకుండా మొండిచేయి చూపుతున్నారు. ఇండ్ల మంజూరు కోసం అధికారులు సర్వేచేసి అర్హులను గుర్తించారు. అయినప్పటికీ అధికారపార్టీ నేతలు చెప్పినవారికే ఇండ్లు మంజూరు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరుగొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో అవి కార్యరూపం దాల్చడంలేదు. నేతలు పక్షపాతం చూపుతుండడంతో అర్హులైన వారు నష్టపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేదలకు పథకాలు దక్కకుండా అన్యాయం చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఉన్నాతాధికారులు స్పందించి ఇండ్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాలని

## ఎంపీ డీకే అరుణకు అభినందనలు

పరకాల జూన్ 13 (ప్రభాత వార్త)

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ స్టేట్ చైర్‌పర్స న్‌గా నియమితులైన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను జిల్లా బీజేపీ నాయకురాలు రాజ్ పురోహిత్ సంగీత అభినందించారు. హన్మకొండ పర్యటనకు వచ్చిన డీకే అరు ణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11ఏండ్ల నరేంద్ర మోడీ పాలన, అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అందేలా చూడాలి అని సూచించారు.



## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం.

### ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ.

శాయంపేట, జూన్ 13,(ప్రభాతవార్త)

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని రైతుల సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు. భూ సమస్యలకు సంబంధించిన సుమారు 80 దరఖాస్తులను గ్రామంలోని రైతులు అర్జీ చేసుకున్నట్లు ఎమ్మార్వో వెల్లడించారు. దీంతో ఎనిమిది గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 1,710 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ రమేష్ ఖన్నా, ఏఎస్ఓ ప్రవీణ్, నాగరాజు, శ్రీను, విజయ్, రాజు, శశికాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డైట్ కళాశాల హనుమకొండలో ప్రవేశాల షెడ్యూల్

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 13 :

డైరక్టర్ ఎన్.సి..సర్.టి. తెలంగాణ హైదరాబాద్ గారి ఆదేశాను సారముగా 20252027 విద్యా సంవత్సరమునకు గాను ఖిడిప్లొమా ఇన్ ఎలిమెంటరీ (డి ఇల్ ఎడ్.) ఎడ్యుకేషన్ “ మరియు “డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డి ఆర్ ఎస్ ఈ )అర్హత సాధించి, ధృవపత్రాల పరిశీలన పూర్తి చేసుకున్న అభ్యర్థులు తమ వెబ్ ఆప్షన్ జూన్ 14 నుండి 17 వరకు ఇవ్వవలసి ఉంటుందని ప్రభుత్వ డైట్. వరంగల్, జిల్లా హన్మకొండ ప్రిన్సిపాల్ డాక్టర్. యం.డి. అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలియజేశారు. రిజర్వేషన్ , మెరిట్ ప్రాతిపదికన జూన్ 20న సీట్లు కేటాయిస్తారని, సీట్లు పొందిన అభ్యర్దులు జూన్ 21 నుండి 24 వరకు డౌన్లోడ్ చేసుకొని, సీటు పొందిన కళాశాలలో జూన్ 26న రిపోర్టు చేయాలని, వారికి జులై 1 నుండి తరగతులు ప్రారంభ మవుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి :

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.






## ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

ప్రభాతవార్త హన్మకొండ విద్యావిభాగం జూన్ 13:

ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని స్థానిక ప్రభుత్వ మర్కజీ హైస్కూల్ హనుమకొండలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హ



ను మకొండ డీఈఓ డి.వాసంతి కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ఉపాధ్యాయుల బాధ్యత అని, పాఠశాలల అస్తిత్వాన్ని కాపాడే బాధ్యత తల్లిదండ్రులేదనన్నారు. ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు జరుగుతాయని, వారు తప్పనిసరిగా హాజరై తమ పిల్లల చదువు, పాఠశాలల అవసరాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు, యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి.వి. రామారావు, తెలుగు స్కూల్ అసిస్టెంట్ వల్స పైడి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడిగా ఏకు రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక

పరకాల జూన్ 13 ( ప్రభాత వార్త)

హన్మకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులుగా ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శుక్రవారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా 3వ మహాసభల్లో ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా



నాయకులకు రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పరకాల పట్టణానికి చెందిన ఏకు రవికుమార్ జిల్లా నాయకుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు

పరకాల జూన్ 13 (ప్రభాత వార్త)

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పరకాల పట్టణంలోని డి ఫ్యామిలీ రెస్టారెంట్ లో గురువారం ఆయనకుబిఆర్ ఎస్ పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి శ్రీనివాస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి పేదలకు సేవచేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకుడు చెరిపెల్లి రాజేందర్, యువజన నాయకుడు రత్న రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు తెప్పలు,వలల పంపిణీ

జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుకు కృషి..
మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితి మెరుగుపర్చుకోవాలి.
మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త,** జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో యుఎస్టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలు పట్టే వలలు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం చాలా అభినందిందనీయం అని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు. జీవంతరావు పల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ములుగు మున్సిపాలిటీలో కలవడంతో గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని అందరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సీతక్కకి మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్ననని సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగతో మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగ శిక్షకులచే శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలందరూ, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం కూడా తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతిరోజు యోగ చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోఇన్స్పెక్టర్ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ పాల్గొన్నారు.

# మంచినీటి శుద్ధీకరణ యంత్రాన్ని ప్రారంభించిన..మంత్రి సీతక్క.

సూక్ష్మ జీవుల కాలుష్యం లేకుండా ప్రతి ఇంటికి నీటిని అందిస్తామన్న మంత్రి



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రతి ఇంటికి సూక్ష్మ జీవుల కాలుష్యం లేకుండా నీరు అందించుటకు నీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని (ఆటోమేటిక్ క్లోరినేషన్ డొసింగ్ సిస్టము) మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేయబడిన "ఈ సాంకేతికత లక్షలాది మందిని తాగునీటి సమస్య నుండి కాపాడుతుందని, ప్రతి గ్రామీణ ఇంటికి సూక్ష్మ జీవుల కాలుష్యం లేకుండా నీరు అందుతుందని, సెన్సార్ పీడ్బ్యాక్ ఆధారంగా ఆటోమేటెడ్ డోసింగ్ అవుతుంది. మానవ తప్పిదాలు, నిర్వహణ ప్రయత్నాలను బాగా తగ్గిస్తుందని తెలుపుతూ ఈ సాంకేతికత జల్ జీవన్ మిషన్ కోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని సార్వత్రికంగా స్వచ్ఛమైన తాగునీటిని పొందాలనే జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని తెలిపారు. ఇనిషియేటివ్ ఇంజనీరింగ్ కంపెని ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ వ్యవస్థ జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ద్వారా ఎంపానెల్ చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాల్ కమిషనర్ సంపత్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మాజి పంచాయతీ కార్యదర్శిరఘు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం కిచెన్ గార్డెన్స్ పై అవగహన సదస్సు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం), ప్రభాత వార్త:**

వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలో కలిపాక గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం, కిచెన్ గార్డెన్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సదస్సు కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కన్య పాల్గొన్నారు. శ్రీ కన్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంలో పంటల పెంపకానికి ఖరీదైన ఎరువులు పురుగుల మందులు వాడవలసిన అవసరం లేదన్నారు. అదనపు ఖర్చు ఉండదన్నారు. రసాయన , ఎరువులు వినియోగించే ఉత్పత్తులతో పోలిస్తే సేంద్రియ ఉత్పత్తులు మరింత పోషకమైనవి ఆరోగ్యానికి మంచివి అన్నారు. ఇంటిలో కొంచం ఖాళీ స్థలం లో కూరగాయల మొక్కలు పెంచటం వలన స్వంతంగా పరిశుభ్రమైన వాతావరణంలో పండ్నిచడమే కాకుండా ఎంతో సమయం డబ్బు ఆదా అవుతుంది అన్నిటికి మించి ఆరోగ్యం ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్ ,వాజేడు కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్ ప్రశాంత్ , నరేష్ గ్రామస్తులు 80మంది పాల్గొన్నారు.




# ములుగు వార్త

## బంజరుపల్లి లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని, విద్యార్థులలో ఉన్నత విలువలు పెంపొందించబడేలా వారి సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వపాఠశాలలే దోహదం చేస్తాయని బంజరుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మర్రిపల్లి శ్రీలత పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమం లో భాగంగా శుక్రవారం బంజరుపల్లి పాఠశాలలో ఒకటవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పలకలు అందించి వారిచే అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ మరియు అంగన్వాడి టీచర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మంత్రి పదవిని గిరిజనులకే ఇవ్వాలి

బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త:** గిరిజన మంత్రి పదవి గిరిజనులకే ఇవ్వాలని బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది గిరిజన జనాభా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్ర క్యాబినెట్ లో ఒక్కరికే మంత్రి పదవి ఇచ్చిందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ప్రభుత్వానికి గిరిజనులపై ఉన్న వైఖరి బయట పెట్టిందన్నారు .గిరిజన సంక్షేమానికి గిరిజన ఎమ్మెల్యేల నుండి మంత్రిని చేయకుండా ఇతర కులానికి చెందిన ఎమ్మెల్యేను గిరిజన మంత్రిని చేయడంలోనే గిరిజనుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి బహిర్గతమైందని అన్నారు . ఏ కులానికి సంబంధించిన సంక్షేమ శాఖను వారి కులానికి సంబంధించిన ఎమ్మెల్యేను మంత్రిని చేసి వారి కులాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సహకరిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని మాత్రం గాలికొదిలేసిందన్నారు. ఇతర కులానికి సంబంధించిన ఎమ్మెల్యేను గిరిజన మంత్రిని చేస్తున్నదని అన్నారు .సహజంగానే ఏ కులానికి సంబంధించిన వ్యక్తికి ఆ కులం పట్ల కాస్త ప్రేమ, నా...అనే స్వభావం ఎక్కువగా ఉంటుందన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ఇతర కులానికి సంబంధించిన ఎమ్మెల్యేకు ఇస్తే వారికి నా.. అనే భావన, రెట్టింపు ఉత్సాహంతో ఏం పని చేస్తారు అని ప్రశ్నించారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల మీద అభివృద్ధి మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గిరిజన సంక్షేమ శాఖను వారి తెగలకు సంబంధించిన ఎమ్మెల్యేలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గిరిజన సంక్షేమ శాఖను వేరేవారికి కట్టబెడితే గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజన మంత్రిత్వ శాఖ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు.

## శ్రీనగర్ పాఠశాలలో అక్షరాభ్యాసం

విద్యార్థులకు పలకల పంపిణీ చేసిన హెడ్మాస్టర్



**ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :** ములుగు మండలం లోని శ్రీనగర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస ఆధ్వర్యంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ బెదిరింపు

**ప్రభాత వార్త ప్రతినిధిపై కేసు పెడతా అని బరితెగింపు..**

**తన స్థాయి మరుచి నోరు పారేసుకున్న మెజిస్ట్రేట్...**

**ఏజెన్సీ చట్టాలు ఆ అధికారులకు చుట్టాలా...**

**అక్రమాల చిట్టా సేకరణ వేగవంతం చేసిన ప్రభాత వార్త...**

**మరిన్ని ఆధారాలతో త్వరలో కలెక్టర్ ముందుకు...**

**వార్త కథనంపై సామాన్యుడి ప్రశంసలు...**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త :** ప్రభాతవార్త దినపత్రికలో శుక్రవారం ప్రచురితమై"రెవెన్యూ తోటలో... అక్రమాల బాట" వార్త కథనం పై జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో తీవ్ర అలజడి సృష్టించినట్టు వినికిడి. ఈ కథనంపై ప్రజలలో విస్తృతమైన చర్చ జరిగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వార్త కథనంపై సామాన్యుల నుండి అభినందనలు వెల్లువెత్తుతుంటే... ఓ తహశీల్దార్ మాత్రం ప్రభాతవార్త క్రైమ్ బ్యూరోని చరవాణిలో కేసు పెడతా అని బరితెగించి మాట్లాడుతూ బెదిరింపుకి దిగడంతో అవాక్కవడం ఆ మీడియా ప్రతినిధి వంతయింది. వెనకటికెవరో గుమ్మడికాయల దొంగెవరు అంటే తనే అని భుజాలు తడుముకున్నాట్ట ఓ పెద్దమనిషి... అంటే, తాను దొంగిలించి భుజాలపై మోసుకెళ్ళిన గుమ్మడికాయల తాలూకు చిహ్నాలు భుజాలపై ఉన్నాయేమో అని చూసుకుంటున్నాడుట... ఈ సామెత సరిగ్గా ఆ తహశీల్దార్ వ్యవహార శైలికి సరిపోతుందనిపిస్తుంది. జిల్లావ్యాప్తంగా ఉన్న రెవిన్యూ శాఖ అధికార యంత్రాంగం ఎవరి పనిలో వారు నిమగ్నమై ఉంటే ఆ తహశీల్దార్ ప్రభాతవార్త కథనంపై విషం చిమ్ముతున్నాడని వినికిడి. ఒక మండల మేజిస్ట్రేట్ హోదాలో ఉండి అకారణంగా ప్రభాతవార్త ప్రతినిధిపై చిందులేయడంతో... అక్రమ పట్టాల వ్యవహారం నిజమేనా అని పలు అనుమానాలు తావిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అమలులోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులను పంపి, వారి సమస్యలను స్వీకరిస్తుంటే సదరు ఆ అధికారి మాత్రం ప్రభాతవార్త రాసిన అక్షరాలపై అక్కసు వెలగక్కుతున్నాడని తెలుస్తోంది. గడచిన నెల రోజులుగా జిల్లాలో అత్యంత కీలకమైన మూడు మండలాలలో భూ సంబంధిత సమస్యలపై ప్రభాత వార్త కొంత సమాచారం సేకరించే పనిలో ఉండగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు మార్పిడి జరిగిన సమాచారం కొంత తెలిసింది. ఈ క్రమంలో మరింత సమాచారం సేకరణ కోసం ప్రభాతవార్త కీలక పత్రాలు సేకరించే పనిలో నిమగ్నమై ఉంది. పూర్తిస్థాయి సమాచారం సేకరించి జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏజెన్సీ చట్టాల అమలుకు నీళ్ల వదులుతున్న అధికారుల తీరును ఏ విధంగా కట్టడి చేస్తారో చూడాలి మరి...




# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

**భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**తహశీల్దార్ జగదీశ్వర్**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఏటూర్ నాగారం తహ శీ ల్దార్ జగదీశ్వర్ అన్నారు. మండలంలోని రొయ్యూరు ,శంకరాజు పల్లి గ్రామాల రెవెన్యూ సదస్సు ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీ ల్దార్ జ దీశ్వర్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను భూభారతి రెవెన్యూ సదస్సు లను నిర్వహించడం జరుగుతుందని, కావున సంబంధిత గ్రామాల ప్రజలు రైతులు ఇట్టి రెవెన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ భారతి (ఆర్ఓఆర్ చట్టం) ద్వారా ఏవిధముగా దరఖాస్తు చేసుకోవాలో, ఎటువంటి సమస్యలపై దరఖాస్తు సమర్పించాలో వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి. రాహుల్ చంద్ర వర్మ (నాయబ్ తహశీల్దార్), సి చ్,కిరణ్ కుమార్ (గిర్ధవార్), కె ధనలక్ష్మి ్మ (సీనియర్ సహాయకులు), జె నాగేష్ , బి భాను ప్రకాష్, నవ్య (జూనియర్ సహాయకులు) మరియురైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గుట్ట భూమిపై కన్నేసిన రాబందులు

**చెట్లునరికి సాగుకు ప్రయత్నాలు**

**పట్టించుకోని అటవీశాఖ అది కారులు,**

**దేవుని గుట్టను ఎండో మెంటు కు అప్పగించిన పూజారులు,**



**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 13)** మేడారం సమీపంలోని రెడ్డిగూడెం పైనగల గుట్టభూమిపై రాబందులు కన్నేసిట్లుంది, ఆ గుట్టకు కింది భాగంలో చెట్లును నరికి పోడుసాగుకు ప్రయత్నాలు చేస్తున్నారు చాలారోజులుగా ఈతథంగం నడుస్తుంది. బహిరంగంగా పోడుసాగు చేస్తుండగా అటవీశాఖ అదికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈవిషయాన్ని తాడ్వాయి వైల్డ్ లేఫ్ అదికారులు దృష్టికి రెడ్డిగూడెం, మేడారం గ్రామాల ప్రజలు తీసుకెల్లగా, రెడ్డిగూడెం పైన గల గుట్ట తాడ్వాయి పరిదిలోకి రాథని తేలీపారు. పస్రారేంజి పసిదిలోకి వస్తదని అన్నారు ఏవరు ఏపరిదైన గుట్టపై చెట్లను నరికి పోడుసాగుకు ప్రయత్నం చేస్తుంటె ఏమిపట్టనట్లు ఉండటం నిర్లక్షంగా ఉండటమే అవుతుంది. ఇదిలా ఉండగా ఆగుట్టకు కింది భాగంలజనె మొరంను తవ్వుకుపోతున్నారు రోడ్లపనులకు, మేడారంలోని దుకాణాల ముందు మొరం పోయించు కుంటున్నారు. దొరికితె దొంగ లేకపోతె దొర అనెచందంగా మొరంతవ్వకలు నడుస్తున్నాయి. ఫారెస్టు అధికారులు చూస్తెనేమో కొత్తూరు కాజువే ఆవతల అటవీలో చెట్లను జె సి బి మిషన్లతో కూలగొట్టి కొందరు వ్యక్తులు మట్టిని తరలించి విక్స యిస్తు సోమ్ముచేసు కుంటున్నారు .పస్రారేంజి అధిచారులె ఇప్పటికైన మోల్కోనక పోతె గుట్టపై గలచెట్లను రాబందులు నరికి పోడుసాగుచేసె అవకాశాలు కనిపుస్తున్నాయి. చేతులుకాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఉంటుందని ఆరోపనలు వస్తున్నాయి. ..ఎండొమెంటుకు ఇచ్చినా, ఫారెస్టు వాళ్లదెభాద్య!!!!!!!!!!! ఆ గుట్టను దేవాదాయ శాఖకు పూజారులు అప్పగించగా ప్రభుత్వ పరంగా ఉంటుంది అని దేవాదాయ అదికారి క్రాంతి కుమార్ ప్రభాతవార్త పోన్ లో సంప్రదిస్తె ఈవిదంగా తెలిపారు. అయినప్పటికి ఫారెస్తు అధికారులు చూసుకోవలసి ఉంటుందని అన్నారు, ..పస్రా ఎఫ్ ఆర్వో రహమాన్ వివర!!!!!!!!!!!పస్రా ఎఫ్ ఆర్వో రహమాన్ ను ప్రభాతవర్త పోన్ లో సంప్రదించగా రెడ్డిగూడెం గుట్టవైల్డ్ లేఫ్ మాపరిదిలోకి వస్తుందన్నారు. చెట్లునరికి పోడుకు ఉపక్రమిస్తున్నారని తెలపగా అటువంటీ వ్యక్తులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అంతెకాకుండా పటిష్టచర్యలు తీసుకుంటామన్నారు మాసిబ్బందిని పంపించి చర్యలు చేపడుతామన్నారు.

# వాజేడు ఎస్సైగా సతీష్ బాధ్యతలు స్వీకరణ

**...వాజేడు ప్రభాత వార్త** వాజేడు ఎస్సైగా జక్కుల సతీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వాజేడు ఎస్ఐ గా పనిచేసిన రాజ్ కుమార్ బదిలీపై ఏటూరునాగారం వెళ్లగా ములుగు వెంకటాపూర్ ఎస్సైగా పనిచేస్తున్న జక్కుల సతీష్ వాజేడు పోలీస్ స్టేషన్ కి ఎస్సైగా బదిలీపై వచ్చారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తానని ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైను పలువురు అభినందించారు.



# క్రికెట్ టోర్నమెంటులో ములుగు జట్టు విజయపరంపర

**ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా జాకారంలో గల పోలీస్ టర్ఫ్ వికెట్ క్రికెట్ క్రిడాల ఎంపిక క్రిడోత్సవాలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అనుసందానంతో ఉమ్మడి వరంగల్ జిల్లా టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 19 ఇంట్ర డిస్ట్రిక్ట్ లీగ్ లో ములుగు జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తుంది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ములుగు జిల్లా జట్టు 25 ఓవర్లలో 122/10 నరుగులు తీసారు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కు దిగిన వరంగల్ జట్టు 42 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ములుగు జిల్లా జట్టు బ్యాటింగ్ లో రోహిత్ వర్మ 24, శివాజీ మరియు మణి వర్మ ఆల్ రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయానికి దోహదపడ్డారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరియు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జాకారం పోలీస్ గ్రౌండ్ లో మొదటిసారి ఫ్లడ్ లైట్స్ వెలుగులలో జిల్లా స్థాయి క్రికెట్ మ్యాచ్ ఆడడం జరిగింది. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మూడు ప్రాంతాల్లో అండర్ 19 డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వరంగల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. మొదటిసారి ఫ్లడ్ లైట్స్ వెలుగులలో మన వరంగల్ జిల్లాలోని ములుగు ప్రాంతంలో నిర్వహించడం క్రిడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అన్ని ఫార్మాట్ ల లో డే , నైట్ మ్యాచ్ లను నిర్వహించేలా అసోషియేషన్ ప్రోత్స హిస్తాం కలిపిస్తూందని బారోస ఇచ్చారు. ములుగు జట్టును అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సీనియర్ క్రీడాకారులు, ములుగు జిల్లా కిక్రెట్ టీం కోచ్ సందీప్ నేత్ర మరియు పాల్గొన్నారు.




# ట్రైనింగ్ పొందిన మేస్త్రిలకు పీఎం విశ్వకర్మ కిట్లు పంపిణీ



**ఏటూరునాగారం రూరల్,జూన్ 13, ప్రభాత వార్త :** శుక్రవారం కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పొందిన మేస్త్రిలకు 25000 వేల రూపాయలు విలువ చేసే కిట్ల ను బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా దుర్గం సమ్మక్క మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందచేసి నిరుపేదలను అభివృద్ధి చెయ్యడమే లక్ష ్యంగా కేంద్ర ప్రభుత్వం లక్ష రూపాయలు లోన్ తో పాటు పీఎం విశ్వకర్మ ద్వారా 25000 రూపాయల కిట్లు, ట్రేనింగ్ ఇచ్చి పంపిణి చేయ్యడం జరిగిందాని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జనగాం ఆనంద్, ట్రైనింగ్ తీసుకున్నా లబ్ధిదారులు బీరెల్లి సంతోష్, కోడెల రవీందర్, బౌత్ కిషన్, కుమ్మరి శ్రీను, జాడి సమ్మక్క,భౌత్ రంజిత్ సునార్కని గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాయకపోడులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కల్పించాలి

**నాయక పోడు రాష్ట్ర కమిటి బాధ్యులు బొల్లెం సారయ్య**

**ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రం లో సామాజికన్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయక పోడు రాష్ట్ర కమిటీ బాధ్యులు బోల్లెం సారయ్య నాయక పోడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చి గెలిపించడానికి కృషి చేసిన చరిత్ర నాయక పొడులది కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్స రాలు కావస్తున్నది. కానీ నాయక పోడులకు ఎలాంటి గుర్తింపు లేక పోవడం పార్టీ పదవుల నామినేటెడ్ పోస్టులు ఇవ్వక పోవడం విచారకరం. ములుగు నియోజక వర్గం గిరిజనులకు కేటాయించి నప్పటికీ పార్టీ పదవుల నామినేటెడ్ పోస్టుల లో నాయక పొడులకు స్థానం లేదు కేవలం నాయక పొడులు ఓట్లు వేసే బోయలు గానే ప్రభుత్వం చూస్తుంది. ఇది నాయక పొడులను అవమానించడమే ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ములుగు జిల్లా కేంద్రం లోని వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాయక పొడులకు ఇచ్చి సముచిత స్థానం కల్పించి నాయక పోడు సమాజానికి సామాజిక న్యాయం కల్పించి సరియైన గుర్తింపు ను ఇవ్వాలని నాయక పోడు రాష్ట్ర నాయకులు బొల్లె న్న సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, సామాజిక న్యాయ వేదిక ఉపాధ్యక్షులు దామె రూప్పుల స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు మామిడి నటరాజ్ ఇంకా నాయక పోడు నాయకులు బీసుకుల సమ్మయ్యతదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

భూపాలపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

సింగరేణిలో డిప్యూటేషన్ పై సెక్యూరిటీ భాగంలో చేరిన మహిళ ఉద్యోగులు సమర్ధవంతంగా పనిచేయాలని భూపాలపల్లి ఏరియా యాక్టింగ్ జనరల్ మేనేజర్ ఎస్ కవీంద్ర అన్నారు. శుక్రవారం భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో నూతనంగా నియమించిన డిప్యూటేషన్ పై వచ్చిన ఎస్ అండ్ పిసి మహిళ ఉద్యోగులకు విధి,విధానాలపై యాక్టింగ్ జెండర్ మేనేజర్ కవింద్ర దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిఎం మాట్లాడుతూ నూతనంగా విధులకు చేరిన ఎస్ అండ్ పిసి మహిళ ఉద్యోగులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ఎస్ సి డబ్ల్యు ఏ మహిళా ఉద్యోగులు మొత్తం 92 మంది ఉన్నారని అందులో ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కు డిప్యూటేషన్ పై 11 మంది మహిళా ఉద్యోగులను తీసుకోవడం జరిగిందని ఆయన



తెలియజేశారు. మహిళా ఉద్యోగులు ఎలాంటి పని అయినా చేయగలరని నిరూపించారని, గనుల మీద కూడా కష్టతరమైన పనులను చేశారని, ఇప్పుడు అవకాశం గా ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్లో నూతనంగా విధులు నిర్వహించడానికి 11 మంది మహిళా ఉద్యోగులు ముందుకు రావడం శుభ సూచకమని, ఆయన తెలిపారు. ముందుగా ఈ మహిళలో ఉద్యోగులను ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్లలో సెక్యూరిటీ గా నియమించడం జరుగుతుందని, తద్వారా వీళ్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి మనోధైర్యాన్ని నింపడానికి వృత్తి నియమాలను పాటించడానికి స్థానిక జీవి టిసి లో శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఉద్యోగులు సెక్యూరిటీ లో రాణించాలంటే శారీరకంగానే కాక మానసికంగానూ దృఢంగా ఉండాలని మరియు మంచి పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమ అనంతరం ఉద్యోగులకు డిపార్ట్మెంట్ డ్రెస్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో డాక్టర్ పద్మజ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ మరియు మహిళా సెక్యూరిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్డీవో ఎన్ రవి

టేకుమట్ల జూన్ 13 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూసమస్యల పరిష్కారానికై భూభారతి 2025 నూతన చట్టం ద్వారా భూ సమస్యలున్న రైతులందరూ పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి అన్నారు. ఈ సందర్భంగా భూభారతి రెవెన్యూ సదస్సు పంగిడిపల్లి గ్రామంలో టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా అట్టి కార్యక్రమానికి భూపాలపల్లి ఆర్డిఓ ఎన్ రవి హాజరై భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన రైతుల దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతులందరూ తమ సమస్యలను పరిష్కరించడం కోసం సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని, రైతులందరూ ఇట్టి సదవశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పొనగంటి బాబు, బట్టల కుమార్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ టౌన్,జూన్13,ప్రభాతవార్త:



సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిప్యూటి డియంహెచ్వో డాక్టర్ ప్రమీల రావు, ప్రొగ్రాం ఆఫిసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాది వచ్చిన తర్వాత కాకుండా వ్యాది రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి గుంటలు లేకుండా చూడాలన్నారు. నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయడం వలన దోమల పెరుగుదల లార్వాను అరికట్టవచ్చన్నారు. వర్షాకాల సీజన్‌లో వేడివేడి పదార్థాలను, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదులను అరికట్టడానికి వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, వడ్డెబోయిన శ్రీనివాస్, పురుషోత్తం, శ్రీనివాస్, సక్కుబాయి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# యెగాతో ఆరోగ్యానికి మేలు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

ప్రతి రోజు యెగా చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిలాళ్ల అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మాచారిలతో కలసి యోగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక సంక్షేమానికి తొడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రొగ్రాం మేనేజర్ శ్రావణ్ కుమార్, డిప్యూటీ ఎస్.వో జ్యోతి, యోగా ఇన్స్ట్రక్టర్ డాక్టర్ హేమసుందర్, కమల్, పావని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ నియోజకవర్గానికి 150కోట్ల నిధులు మంజూరు

## -ముఖ్యమంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ నియోజకవర్గానికి 150కోట్ల నిధులు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైద్రాబాద్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అడిగిన వెంటనే కేసముద్రం మున్సిపాలిటి అభివృద్ధికి రూ.100కోట్లు, మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు చేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మహబూబాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు గురించి అడుగగా ముఖ్యమంత్రి, ప్రభుత్వ సలహాదారు సానుకూలంగా స్పందించి త్వరలో అనుమతులు ఇస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.

# అంగన్‌వాడిలోనే చిన్నారులకు అత్యధిక పోషకాలు

## -మద్దులపల్లిలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త




అంగన్ వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు అత్యధిక పోషకాలు అందుతాయని అంగన్ వాడీ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్ అంగన్‌వాడీ నుండే ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు సంపూర్ణ పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దోలి స్వరూప, ప్రైమరి స్కూల్ ప్రదానోపాధ్యాయులు అజ్మీర గోపి నాయక్, ఉపాధ్యాయులు రేపాల వేణు గోపాల్, సిఆర్పీ తిరుపతి రెడ్డి, అంగన్‌వాడీ హెల్పర్ ఉషోదయ, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

## -జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్13,ప్రభాతవార్త:



ప్రథమ చికిత్స చేసే ఆర్.ఎం.పిలు స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని డోర్నకల్ మండలంలో సర్వర్, మసూద్‌లు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న చికిత్స వివరాలను పరిశీలించి ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజిక్షన్‌లు, యాంటి బయెటిక్‌లు, సెలైన్ బాటిల్ ఎక్కించే ఐ.వి స్టాండ్‌లను గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డియం అండ్ హెచ్‌వో మాట్లాడుతూ ఈ కేంద్రాలపై స్థాయికి మించి వైద్యం చేస్తున్నారని అనేక ఆరోపణలు రావడం జరిగిందని వారు అందించే వైద్యం ద్వారా అనేకమంది రోగాల పాలవుతున్నారని ఈ తనిఖీలు చేపట్టామన్నారు. రానున్న కాలంలో మరిన్ని దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట జిల్లా ఉప మాస్‌మీడియా అధికారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్‌లు అనిల్, రాకేష్‌లు ఉన్నారు.

# అసంక్రమణ వ్యాదులపై సమీక్ష సమావేశం

మహబూబాబాద్ టౌన్,జూన్13,ప్రభాతవార్త:



జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో అసంక్రమణ వ్యాదులపై నర్సింగ్ ఆఫిసర్‌లతో శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30సంవత్సరాలు పైబడిన ప్రజలకు రక్తపోటు, దయాబెటిక్ వ్యాదుల స్క్రీనింగ్ చేసి ఎవరైనా నిర్ధారించబడితే వారికి క్రమం తప్పకుండా మందులను వాడేలా అవగాహన కల్పించాలని, టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులకు స్పెషలిస్ట్ డాక్టర్‌ల ద్వారా కౌన్సిలింగ్ చికిత్సలను అందించాలని తెలిపారు. ప్రొగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, ఎన్‌హెచ్‌ఎం డిడిఎం సౌమిత్, సూపర్‌వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలి:

**నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలి**

**ప్రతి మంగళ, శుక్రవారాలలో "డ్రై డేలుఖి నిర్వహించాలి.**

**60 ఏళ్ల వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.**

**గ్రామ సభల్లో ఆరోగ్య స్థితిగతులపై ప్రజలకు అవగాహన కల్పించండి.**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 13 ప్రభాత వార్త:*

వర్షాకాలం జిల్లాలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ (సీజనల్ వ్యాధులు) ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై పీపీటీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేసి, నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి మంగళ, శుక్ర వారాలలో ఖ్రైడ్ డే కార్యక్రమంఖి నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వాటర్ లాగిన్ పాయింట్ల ఆయిల్ బాల్, గంబుషియా చేపలు వేయాలన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై గ్రామసభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వృద్ధుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి అనుమానితుల నుండి రక్తనమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్టులు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్య దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిల్లా మలేరియా అధికారి రజిని, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బల్దియా కమిషనర్ గా పదవీ బాద్యతలు చేపట్టిన చాహాత్ బాజ్ పేయి...

**కమీషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన**

**వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది....**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బల్దియా నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడం తో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం, భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగం లో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీ పి ఎస్ అనుసంధానం , తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారం తో నగర అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియా లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్పి ఆర్ ఓ ఆయుబ్ అలీ డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఈ ఈ లు డి ఈ లు, ఆర్ ఓ లు ఆర్ ఐ లు తదితరులు ఉన్నారు.



# చర్లపల్లి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం డీఈవో వాసంతి**

*నడికూడ, జూన్ 13,ప్రభాతవార్త:*

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా శుక్రవారం రోజున సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారినీ వాసంతి ముఖ్య అతిథిగా హాజరైనారు. వాసంతి ముందుగా సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి టెంకాయ కొట్టింది. అనంతరం వేద మంత్రోత్సవాల మధ్య పండితులు మంత్రాలు చదవగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డి ఈ ఓ విద్యార్థులను తన ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాసం చేయడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారీ కున్సోతు హనుమంతరావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, చర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, భీముడి లక్షి ్మ తాళ్లపల్లి మంజుల శీలం సరిత విద్యార్థులను తమ ఒడిలో కూర్చోబెట్టుకొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం డిఇఓ అక్షరం అంటే నశించనీదని ,అభ్యాసం అంటే నేర్చుకోవడం అని అర్థం. వీటిని నేర్చుకోవడానికి చేసే తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం అని అన్నారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్య లభిస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ చేపించాలని, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా చర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని డిఇఓ మేడం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కున్సోతు హనుమంతరావు సిఎంఓ బద్దం బాల్రెడ్డి ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, చర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు ,అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమా ,పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్ ,మేకల సత్యపాల్, ఐ ఆర్ టి రమేష్, అంగన్వాడీ టీచర్స్ బీమడి లక్షీ ్మ, నందిపాటి సంధ్యా, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# హనుమకొండ వరంగల్ కలెక్టర్లను కలిసిన నూతన కమిషనర్...

**బల్దియా కమిషనర్ గా బాధ్యతల స్వీకరణ...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బల్దియా కమిషనర్ గా శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయి హన్మకొండ వరంగల్ జిల్లా ల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డా.సత్య



శారద లను ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

# జాతీయ లోక్ అదాలత్ పై రైతులకు అవగాహన....

**హాజరైన జిల్లా రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి..*

మండల కేంద్రములో జాతీయ వ్యాప్తంగా శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) వరంగల్ అర్బన్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్ సూచించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని సెర్ఫ్ కార్యాలయలో రైతులకు స్థానిక బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు ఇచ్చే రుణాలు, బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. శనివారం జాతీయ వ్యాప్తంగా లోక్ అదాలత్ ఉన్నదని, వరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మేనేజర్లు ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో పాల్గొని మొండి బకాయలను పరిష్కరించుకోవాలని ఎల్కతుర్తి ఎస్ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ దేవుసింగ్ సూచించారు. కార్యక్రమం లో ఏపీఎం రవీందర్, సీసీ లు మరియు రైతులు పాల్గొన్నారు.



# గ్రామ పదాధికారులకు శిక్షణ

*భీమదేవరపల్లి జూన్ 13 ప్రభాతవార్త:*

మహిళా సంఘ నూతనంగా ఎన్నికైన గ్రామ పతాధికారులకు శిక్షణ నిర్వహించారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మండల సమైక్యలో గ్రామపంచాధికారులకు వారి విధులు బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఏబీ ఎం దేవానంద్ మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళా సంఘాలను గ్రామ పతాధికారులువిధులు సక్రమంగా నిర్వహిస్తూ బలోపేతం చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్స్ సీనియర్ సిఆర్పిఎస్ సమ్మక్క సల్మా మండల క్లస్టర్లలోని వివో లు ఓబీలు మండల సమైక్య అధ్యక్షురాలు శివన్న కార్యదర్శి రజిత కోశాధికారి హైమవతి సీసీలు అయినా కరుణాకర్ సతీష్ నాగమణి తదితరులు పాల్గొన్నారు



జనగామ వార్త



## ప్రభుత్వపాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**తరిగొప్పుల, జూన్ 13 (ప్రభాతవార్త) :**
తరిగొప్పుల మండలపరిధిలోని వెంకట్ తండా ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం శుక్రవారం



నిర్వహించగా దీనికి మండల రెవిన్యూ ఆఫీసర్ మొగుళ్ల మహిపాల్‌రెడ్డి, మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లా డుతూ మారుమూల గిరిజనతండాలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు అందిస్తున్న కృషి అభినంద నీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాలోత్ సరిత, పంచాయతీ కార్యదర్శి భూక్యా లింగం, కొయ్యడ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాలో అన్నపై తమ్ముడు కత్తితో దాడి

**బచ్చన్నపేట, జూన్ 13 (ప్రభాతవార్త) :**
భూతగాదాలో అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేసిన సంఘటన కొన్నె గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ హమీద్ తెలిపిన వివరాల ప్రకారం



బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో కుర్రం కిష్టయ్య, కుర్రం నరసింహులు ఇద్దరూ సొంత అన్నదమ్ములు అని, ఇద్దరికీ భూమి సమస్యలు ఉన్నాయన్నారు. గురువారం సాయంత్రం వ్యవసాయ పొలాల్లో నరసింహులు కుమారుడు గణేష్ కిష్టయ్య, అతని కుమారుడు భాస్కర్‌తో గొడవ పడ్డారని, వారు తమ ఇంటికి వచ్చిన తర్వాత కుర్రం నరసింహులు, అతని భార్య అంజమ్మ, అతని కుమారుడు గణేష్ తమ మనస్సులో పగ పెంచుకుని కుర్రం కిష్టయ్య ఇంటికి వెళ్లి కిష్టయ్య కుటుంబంతో గొడవపడి వారిని కొట్టారన్నారు. ఆ సమయంలో గణేష్ కిష్టయ్య, అతని కుమారుడు భాస్కర్‌పై కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. ఆ దాడిలో కిష్టయ్య అతని కుమారుడు భాస్కర్ తీవ్రంగా గాయపడగా వారిని చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. భాస్కర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**బచ్చన్నపేట, జూన్ 13 (ప్రభాతవార్త) :**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను బోధిస్తారని జీసిడివో గౌసియా అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను జీసీడీఓ గౌసియాబేగం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎన్.గీత ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎన్.గీత, సత్యవతి, మమత, శ్యామల, జ్యోతి, స్పందన, శ్రీలక్ష్మి, సంధ్య, మంజుల దేవి, అర్చన, ఉమారాణి, అస్మత్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో సామూహిక అక్షరాభ్యాసం

**పాలకుర్తి, జూన్ 13 (ప్రభాతవార్త) :**
పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైనారు. చిన్నారులకు ఆయన ఉపాధ్యాయులు, తల్లిదం



డ్రులతో కలిసి అక్షరాలు దిద్దించారు. పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి, హెచ్ఎం చిదురాల శ్రీనివాస్‌ను అభినందించారు. పాఠశాల మొత్తాన్ని వివిధ రకాల బొమ్మలు, అభ్యసన అంశాలతో అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దారని, సొంత ఖర్చుతో పాఠశాలను ఈ విధంగా తీర్చిదిద్దడం అనేది అపూర్వ విషయంగా పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్‌గార్డెన్, పాఠశాల అంతట 200 కు పైగా మొక్కలు నాటడం తో పచ్చదనం ఉట్టిపడే విధంగా ఉందన్నారు. పాఠశాల గోడలపై ఉన్న చిత్రాలను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తే పిల్లలు సమర్థవంతంగా నేర్చుకోగలరని, పాఠ్య పుస్తకాలలోని దాదాపు అన్ని అంశాలను గోడలపై చిత్రీకరించడం ఒక అద్భుతం అని కొనియాడారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, టెంపుల్ కాలనీ ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికశాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ యువనాయకులు

**బచ్చన్నపేట, జూన్ 13 (ప్రభాతవార్త) :**
కొత్తగా ఏర్పడిన మంత్రివర్గ విస్తరణలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి కార్మిక, గనుల శాఖ మంత్రిగా నియమించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వివేక్



వెంకటస్వామిని ఆయన నివాసంలో బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల యువజన నాయకులు అఖిల్ మాల, చెవులరాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రారంభం

**తరిగొప్పుల, జూన్ 13 (ప్రభాతవార్త) :**
డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వగల బోయిన యాదగిరి ఆధ్వర్యంలో కొత్త ఇంటి కల సహకారం కార్యక్రమంలో భాగంగా నూతన ఇండ్ల నిర్మాణ ప్రారంభోత్సవంలో భాగంగా తరిగొప్పుల మండలపరిధిలోని అంకుశపురం



గ్రామ వాచ్యతండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బానోత్ భాషా, కత్తుల సాయి రెడ్డి, బృంగి శివకుమార్, అరుణ్ రెడ్డి, బైకాని బాలరాజ్, ఎర్రవల్లి పోచయ్య, అబ్బి బిక్ష పతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలోనే చేర్పించండి..

**నర్మెట, జూన్ 13 (ప్రభాతవార్త) :**
రెండున్నర ఏండ్ల నిండిన శిశువులను అంగన్వాడీల లోనే చేర్పించాలని ఎంపీపీ ఎస్ హెచ్ఎం పాతూరి ఆంజనేయులు అన్నారు. అమ్మాపురం



అంగన్వాడీల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. తమ శిశ్వులను అంగన్వాడిలో చేర్పించి నాణ్యమైన విద్యతోపాటు ఉచితంగా పౌష్టికాహారం పాలు, ఆట వస్తువులు, పాటలతోపాటు ఆటపాటలు తెలుగు ఇంగ్లీష్ రైమ్స్ నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బండి తారాబాయి, కుంటి రాంబాయి, చెక్కిల రజిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బడుటు వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు

**నర్మెట, జూన్ 13 (ప్రభాతవార్త) :**
ప్రైవేటు బడులు వద్దని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులతో పాటు



నాణ్యమైన విద్య అందించబడుతుందని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. మల్కాపేట ఎంపీపీఎస్ లో శుక్రవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, బ్యాగులు, స్టడీ మెటీరియల్ అందించడంతోపాటు పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నదని అన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలను చేర్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం గంగరాజు, కేశవరావు, ఉపాధ్యాయులు మసూదన్, ఆంజనేయులు, సిఆర్పిలు లాలు, రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్‌తో అధిక లాభాలు

**- జిల్లా ఆయిల్ ఫెడరేషన్ మేనేజర్ శంకర్**

**నర్మెట, జూన్ 13 (ప్రభాతవార్త) :**
ఆయిల్‌ఫామ్‌తో రైతులకు అధిక లాభాలు ఉంటాయని అంతర పంటలు సైతం వేసుకోవచ్చని జిల్లా ఆయిల్ ఫెడరేషన్ మేనేజర్ శంకర్ అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఒక్కసారి ఆయిల్ ఏర్పాటు చేస్తే 30ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చని చీడపీడలతో కోతులతో నష్టం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బిందు సేద్యం ద్వారా 50ఎరువుల ఖర్చు తగ్గుతుందని ప్రభుత్వ నిర్వాణ ఖర్చు నిమిత్తం ఎకరాకు 4500 ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. బిందు సేద్య పరికరాలను ప్రభుత్వ సబ్సిడీగా అందిస్తున్నందున రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఓ హరిబాబు, పిఎంఓ రాజేందర్ డ్రిప్ కంపెనీ ప్రతినిధులు రైతుల పాతూరు మల్లారెడ్డి, దేవులపల్లి రామిరెడ్డి, ముప్పిడి భూమయ్య, బిక్షపతి, నిమ్మ కృష్ణారెడ్డి, సిద్ధిరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, గౌరవబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెండెం రామనంద్

*నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన 8వ వార్డు వాస్తవ్యులు మున్నూరుకాపు సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల సాంబయ్య మరణించగా వారి మృతదేహానికి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, దూడెల సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, దూడెల సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు డిష్‌బాబా, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, 16వ వార్డు అధ్యక్షులు బానాల శ్రీనివాస్, 20వ వార్డు అధ్యక్షులు గిరగాని శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, బీరం భరత్‌రెడ్డి, ముత్యాల వీరస్వామి, దేశి సాయిపటేల్, గట్టు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త*



నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం ముగ్గుపోశారు. జీవో పత్రాలు అందించి ఇప్పుడున్న ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల పత్రాలు అందించి నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రతి ఒక్క నిరుపేదలకు ఇల్లులు అందించడానికి కృతజ్ఞతలు తెలుపుతూ బూస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారిపల్లి హనుమంతరావు, ఎంపిడివో గుంటూరుపల్లి కార్యదర్శి అజయ్, గజ్జి రాజు, బండారి చందర్, సూరారం సాంబలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వేజెండ్ల శరత్, కోనూరు శ్రీను, బానోతు సంతోషన, తిరుపతమ్మ, చుండు అనంతమ్మ, ఆరుకోట్ల నరసింహరావు, బండారుపల్లి దేవిరావు, గద్దె వెంకటేశ్వర్లు, బొట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పిఎస్ పాఠశాలలో గిరిజన విద్యార్థులు చేరకండి

*నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త*

పట్టణంలోని ఎస్‌పిఎస్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు అడ్మిషన్లు పొందకూడదని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్‌పిఎస్ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని సరైన బోధకులు లేరన్నారు. పాఠశాల నిర్వాహకుడు ప్రభాకర్‌రెడ్డి గిరిజన విద్యార్థులను మోసం చేస్తూ అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నారని అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకుడు భూక్య జగన్‌నాయక్ ఉన్నారు.



# రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

*దుగ్గొండి, జూన్ 13, ప్రభాతవార్త*



రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో శుక్రవారం రాత్రి రైతులను చైతన్య పరుచుటకు షార్ట్ ఫిలిమ్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయం విధానం కోసం రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. ప్రత్యక్షంగానూ పరోక్షంగాను నూటికి 70 శాతం మందికి ఉపాధిని ఇస్తున్న వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందన్నారు. మారుతున్న సాంకేతిక నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్మాణాత్మకంగా పనిచేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, మండల అధ్యక్షులు లడె మోహన్‌రావు, జిల్లా కమిటి సభ్యులు గుండెకారి రాజేశ్వర్‌రావు, మోర్తాల రవీందర్, బుస్సారి బాబురావు, రాజేశ్వర్‌రావు, కిటికె సంజీవరావు, వాడికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

*దుగ్గొండి, జూన్ 13, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు కట్టమల్లు అన్నారు. మండలంలోని బిక్కాజిపల్లి గ్రామంలో శుక్రవారం గుండెకారి మలహాల్‌రావుకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు రూ.23వేలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు సహకారంతో చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు ఇజ్జగిరి ముత్తయ్య, కన్నెబోయిన శరత్, మామిడిచెట్లు రజిత వమేష్, నల్ల రాధకిషన్, బండారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను భలోపేతం చేయాలి

*దుగ్గొండి, జూన్ 13, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# సాగులో ఉన్న రైతులకు పట్టాహక్కులు కల్పించాలి

*గార్ల, జూన్13 ప్రభాతవార్త:*



మండలంలోని మద్దివంచ రెవిన్యూ పరిధిలో 116, 119 సర్వేనంబర్ల భూమిలో గత70సంవత్సరాలకు పైబడి గిరిజన, గిరిజనేతర రైతులు సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాహక్కులను కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. సాగులో ఉన్న రైతులకు తగిన హక్కు పట్టాలను కల్పించాలని డిమాండ్ చేస్తు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నాకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మద్దివంచ గ్రామంలో సగానికిపైగా ప్రభుత్వ భూములే ఉన్నాయని, అనాదిగా సాగుచేసుకుంటున్నా పట్టాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ అధికారుల వైఫల్యమేనని ఆరోపించారు. దీంతో రైతుబంధు, రైతేభరోసా లాంటి ప్రభుత్వ పథకాలు అమలుకావడం లేదని, గతంలో మాన్యువల్ పహాణిల ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలు పొందారని, ప్రస్తుతం డిజిటలైజేషన్ కావడంతో పహాణి నకళ్ళు రాకపోవడంతో రుణాలు కూడ పొందలేక పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రెవిన్యూ సదస్సులో సాగుభూముల పట్టాల కోసం ధరఖాస్తుల చేసుకున్నా స్వీకరించడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు పట్టాలు మంజూరు చేయాలని లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రతినిధజ బృందం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో గార్లమండల కార్యదర్శి గుగులోత్ సక్రు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివ్వారపు శ్రీధర్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, మద్దివంచ మాజిసర్పంచ్ కుషిని బాబురావు, డివిజన్ నాయకులు గౌని భద్రయ్య, ఏఐకెఎంఎస్ నాయకులు ముండ్ల రంగారావు, గౌనిమల్లేష్, పెసాకమిటి చైర్మన్ ధరావత్ భావ్‌సింగ్, రైతులు నల్లబెల్లి అప్పయ్య, మంగయ్య, వెంకటేశ్వర్లు, అబ్రార్, ఫకీర్, రాములు, జయమ్మ, చంద్రయ్య, రవి, తదితరులున్నారు.

# మార్కెట్‌లోకి నకిలి విత్తనాలు రాకుండా తగిన చర్యలు చేపట్టాలి

*గార్ల, జూన్13 ప్రభాతవార్త:*

నకిలివిత్తనాలతో రైతులు మోసపోకుండా తగిన అవగాహన కల్పిస్తు మార్కెట్‌లోకి నకిలి విత్తనాలు రాకుండా, అమ్మకాలు చేపట్టకుండా తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టి కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభమైనందున సబ్సిడీలపై రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచి సకాలం అందించాలన్నారు. పంటల పట్ల రైతులకు సరియైన అవగాహన పెంపొందించాలని, బ్యాంకులలో అర్హులైన వారికి రుణాలు అందించాలన్నారు. యాసంగిలో పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ అందించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కట్టెబోయిన పిచ్చయ్య, చౌకాల భిక్షం, కట్టెబోయిన శ్రీను, మాగం లోకేష్, తదితరులున్నారు.



# కార్మికుల సమస్యలు పట్టించుకోరా

*భూపాలపల్లి, జూన్ 13, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఒకటవ గనిలో కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కేటీకే ఒకటవ గని లోకి పని స్థలాలను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీకే వన్ ఇంక్లైన్ మైన్ నందు వన్ సేమ్ డెవలప్మెంట్ పనులు నడిచి ఒక సంవత్సరం అయినా కానీ, ఇక్కడ సరియైన మాన్ రైడింగ్ ను ఇంతవరకు ఏర్పరచలేదు. ఈ మ్యాన్ రైడింగ్ కొరకు ఎస్ డి ఎల్ యంత్రాలు, వాటికి సంబంధించిన స్పేర్ పార్ట్స్ లేక యంత్రాలు పనికిరాకుండా ఉన్నాయి. వీటిపై ఇంజనీర్ల పర్యవేక్షణ సరిగా లేకుండా పోయింది. మరియు ఇంజనీర్లు మైన్ లో దిగడం కూడా లేదు. ఈ వన్ సిమ్ దూరంగా ఉండడం



దానికి సరియైన మాన్ రైడింగ్ లేకపోవడం వలన కూడా ఈ మైన్ లో ఆబ్సెంటిజం పెరిగిపోవడానికి ఒక కారణం. వన్ సీము నందు సరి అయిన గాలి, నీరు లేక కార్మికులు కష్టాలు పడాల్సి వస్తుంది. ఈ సీన్ నందు పైపుల ద్వారా వాటర్ సప్లై లేకపోవడం వలన, నీటిని పైనుండి వాటర్ క్యాన్ ల ద్వారా సప్లై చేయడం విడ్డూరంగా ఉంది. వన్ సీన్ కు సప్లై చేయాల్సినటువంటి, ఫిల్టర్ బెడ్ జామ్ అయి సంవత్సరం కావస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించకపోతే సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) పక్షాన ధర్నా కార్యక్రమాలు, ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల రాయమల్లు, పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య, సేఫ్టీ కమిటీ మెంబర్ రఘు, యూనస్, మైన్స్ కమిటీ మెంబర్ కుమార్, పిట్ నాయకులు ఎడ్ల రాజేందర్, రాజయ్యలు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## మున్సిపాలిటీలో హెల్త్ క్యాంపు నిర్వహణ

*భూపాలపల్లి, జూన్ 13, ప్రభాతవార్త*



పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ సిబ్బందికి మరియు మెప్మా ఆర్పి లకు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. హెల్త్ క్యాంపు కార్యక్రమం కమిషనర్ బిర్రు శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించగా హెల్త్ క్యాంపుకు డాక్టర్ మధుసూదన్, డి.ఎం. హెచ్.ఓ గారు, డాక్టర్ గౌతమ్ ఎంబిబిఎస్, డాక్టర్ సుభాష్ ఎంబిబిఎస్, డాక్టర్ రోహిణి ఎంబిబిఎస్, డాక్టర్ స్వాతి బిఎఎంఎస్, ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు పాల్గొని కార్యాలయ శానిటేషన్ సిబ్బందికి, కార్యాలయ సిబ్బందికి మరియు మెప్మా ఆర్పి లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ నిర్వహణ పరిశీలనార్థం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ అన్నపూర్ణ ఎఫ్.ఇ, రవికుమార్ భూపాలపల్లి మున్సిపాలిటీకి విచ్చేసి ఇట్టి హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ, ఆర్పీలు, మరియు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, జవాన్లు, డ్రైవర్లు, శానిటేషన్ సిబ్బంది, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

**బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్**

**నిరుపేదలను విస్మరించి, కార్యకర్తలకు ఇచ్చారని ఆరోపణ**

*చిట్యాల, జూన్ 13 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా పక్కా గృహాలను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మండలంలో ఇందుకు భిన్నంగా స్థానికేతరులకు, భూస్వాములకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చి అవకతవకలకు పాల్పడినట్లు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ పటేల్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ లు ఆరోపించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలను విస్మరించి కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడినట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహాలను కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేశారని మండిపడ్డారు. అవకతవకలను సవరించి, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని కోరారు. లేనియెడ ల దశలవారీ గా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్, జిల్లా, మండల నాయకులు దామెర రాజు, పాండ్రాల వీరాస్వామి, పెరుమాండ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితునికి బియ్యం అందజేత

*టేకుమట్ల జూన్ 13 ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో వనం భద్రయ్య అనే వ్యక్తి ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు కుటుంబాన్ని సందర్శించి ప్రమాదాన్ని గల కారణాలు అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు మాట్లాడుతూ వనం భద్రయ్య కు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడం చాలా బాధాకరమని, ఇల్లు కాలిపోవడం వల్ల వనం భద్రయ్య కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయారని, వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, ఎమ్మెస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్య, ముదిరాజ్ కుల పెద్దమనిషి తుమ్మల నాగరాజు, రామ్ కుమారస్వామి, మాదారపు మల్లికార్జున్, మచ్చ రాజేష్, శెట్టి మొగిలి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య తహసిల్దార్ శ్రీనివాస్

*భూపాలపల్లి రూరల్, జూన్ 13, ప్రభాత వార్త :*

జెడ్ పి హెచ్ ఎస్ గొల్ల బుద్ధారం పాఠశాలలో ఉదయం పాఠశాల నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బడిబాట ర్యాలీ మండల రవీందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని మండల తహసిల్దార్ పి శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ సమ్మయ్య మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత గారు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు భారీగా తరలివచ్చి ప్రభుత్వ పాఠశాల ఉండగా ప్రైవేటు పాఠశాల దండగా మరియ ప్రైవేటు పాఠశాలలో చెల్లించే అధిక ఫీజులను విద్యార్థుల యొక్క బ్యాంకు ఖాతాలో జమ చేసి విద్యార్థులను స్వేచ్ఛాయుత వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించే విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేస్తాయని కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని జెడ్పిహెచ్ఎస్ గొల్ల బుద్ధారం మరియు డిఎన్టిపిఎస్ పాఠశాలలో చేర్పించాలని కంప్యూటర్ ల్యాబ్ స్టెమ్ ల్యాబ్ అటల్ టింకరింగ్ ల్యాబ్ మరియు ఐఎఫ్బి ప్యానెల్ ద్వారా విద్యను అందిస్తున్నటువంటి బాసర ఐఐఐటి లో ప్రతి సంవత్సరం ఇద్దరిని పంపిస్తూ అత్యధిక నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్షిప్ కైవసం చేసుకున్న విద్యార్థులు మరియు మూడు కిలోమీటర్ల ఆవాస ప్రాంతం నుండి పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు గత సంవత్సరంలో 58 మందికి 6000 చొప్పున రూ:348000/ అందించడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని తాహసిల్దార్ శ్రీనివాస్ అభినందించారు తదనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 540 మార్కులు సాధించిన హట్కరి అంజలిని మరియు ఎన్ఎంఎంఎస్ లో సీటు సాధించిన దియా ను శాలువాతో సత్కరించడం జరిగింది ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు ఒక్కొక్కరికి 10 నోటుబుక్కులు మరియు రెండు జతల బట్టలు ఏ ఏపీ అధ్యక్షురాలు సునీత మరియు తాహసిల్దార్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ డిఎన్టిపిఎస్ గొల్ల బుద్ధారం ప్రధానోపాధ్యాయులు మానస మరియు ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి , తిరుపతి, యాకూబ్, సాంబయ్య షాహిద్, మల్లికార్జున, మధు, శ్రీనివాసరావు, రాణి, కవిత, విజయలక్ష్మి ,ఉమారాణి తిరుమల దేవి, జయ, మల్లేశ్వరి, వాసు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

*చిట్యాల, జూన్ 13 ప్రభాతవార్త :*




మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన దొడ్ల రమణారెడ్డి తన మొబైల్ ఫోన్ ను గత ఎనిమిది నెలల క్రితం పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా కానిస్టేబుల్ లాల్ సింగ్ గుర్తించి తీసుకువచ్చాడు. ఈ మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ చంద్రమోళి బాధితుడికి అప్పగించారు. మొబైల్ ఫోన్ ను గుర్తించిన కానిస్టేబుల్ ను పోలీస్ సిబ్బంది ప్రశంసించారు.

## భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు

*భూపాలపల్లి రూరల్, జూన్ 13, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలో జంగేడు రెవెన్యూ పరిధి లో భూ భారతి అవగాహన సదస్సు నిర్వహించిన భూపాలపల్లి తహసీల్దార్ వి శ్రీనివాసులు డిప్యూటీ తాహసిల్దార్ అంజలి రెడ్డి అనంతరం భూ భారతి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూ రికార్డుల్లో పేర్లు తప్పులు విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉభ్నూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాసు బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్ బి లో చేర్చిన భూముల సమస్యలు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబందించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి భూ భారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ పూర్తి చేస్తా మని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తైన క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ అంజలీ రెడ్డి, రెవెన్యూ ఆర్ ఐ రామస్వామి సర్వేర్ శ్రీనివాస్ రావు రెవెన్యూ సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ**

మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త): బాలింతలు, గర్భిణీలు, కిశోరబాలికలు, ప్రీ స్కూల్ పిల్లలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎం.ఎల్లమ్మ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం 1, బ్యాంక్‌కాలనీ, రాములతండా, సీతారాంపురం 2, లోక్యతండా, అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారిణి ఎల్లమ్మ ముఖ్య అతిథిగా హాజరై బడిగంట మోగించి పాఠశాలలను పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా



నూతనంగా చేరిన ప్రీ స్కూల్ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పూలబోకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు యూనిఫాంతో పాటు, ఆటపాటలతో విద్యను అందిస్తున్నామ న్నారు. అంగన్వాడి కేంద్రంలో బలవర్ధకమైన ఆహారంతోపాటు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నామ న్నారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు బడిఈడు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు. పిల్లల అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రియదర్శిని సిలబస్ ద్వారా పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు రేణుక, శ్రీమతి, రజిని, శ్రీలత, రాంబాయి, హెల్పర్లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



## విమాన ప్రమాధ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):



గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల బయ్యారం మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల మీద పడడంతో ప్రయాణికులు, సామాన్యులతో సహా వైద్య విద్యార్థులు మరణించడం బాధాకరం అన్నారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తమ ఆప్తులను కోల్పోయిన శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు ప్రభాకర్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):



ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులను విక్రయించాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్సై తిరుపతిలు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి ఆగ్రోస్, శ్రీదివ్య విత్తన, ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లను, ఇన్‌వాయిస్‌లను, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వ ఉంచిన, రైతులకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు విత్తనాలు విక్రయించిన తదుపరి రశీదులను తప్పనిసరిగా ఇవ్వాలని, స్టాక్‌బోర్డు, ధరల పట్టిక రైతులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. గడువుదాటిన విత్తనాలను విక్రయిస్తే షాప్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**-ఎంపివో సోంలాల్‌నాయక్**

మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త):



సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మరిపెడ మండల పంచాయతీ అధికారి సోంలాల్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలోఆయన మాట్లాడుతూ మండలంలోని 48గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని ఇంటర్నల్ రోడ్లన్ని రోడ్డుకు ఇరువైపుల ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, సీసాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేతనం నిలుపుదలతో పాటు మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. వారి వెంట ఎంపిడివో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## బడిలో చెత్త ట్రాక్టర్ నిలిపివేత

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):



మండలంలోని బాల్యతండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో తడి,పొడి చెత్త ట్రాక్టర్ నిలిపివేయడంతో పిల్లలకు పాఠాలు చెప్పే గుడిలాంటి బడిని చెత్తమయం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాల్యతండా గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల వర్షాకాల సీజన్‌లో విద్యార్థులు వ్యాదుల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి చెత్త ట్రాక్టర్‌ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## ఉచిత ఇసుక సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి

**-తహశీల్దారు కృష్ణవేణి**

మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త):



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు కె.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్ల లబ్దిదారులు గ్రామ కార్యదర్శి, ఎంపిడివో సిఫారసు లేఖతో కార్యాలయానికి వచ్చి ట్రాక్టర్ నెంబర్ సమర్పిస్తే వారికి కూపన్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 600గజాల లోపు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డిమల్ల శరత్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అప్పగింత

కాటారం, జూన్ 13, (ప్రభాతవార్త



కాటారం మండలంలో ముగ్గురు వ్యక్తులు పోగొట్టుకున్న తమ సెల్‌ఫోన్‌లను శుక్రవారం కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వారికి తిరిగి అప్పగించారు. వారు తెలిపిన వివరాల మేరకు..గారెపల్లి గ్రామానికి చెందిన సామ బాలచందర్‌కు చెందిన సామ్‌సంగ్ గెలాక్సి ఎం21, కాటారంకు చెందిన తిరుపతి సింధూజ వివో మొబైల్ అదేవిధంగా పోతుల్వాయి గ్రామానికి చెందిన చల్ల రవీందర్ యొక్క వివో మొబైల్‌లను నూతన పోర్టల్ ద్వారా కనుక్కొని తిరిగి వారికి అప్పగించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మొబైల్ ఫోన్‌ల బాధితులు పాల్గొన్నారు.

## అన్ని హామీలు నెరవేరుస్తాం

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలి**

**- ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ త్యాగరాజన్**

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 13 : సింగరేణి ఎన్నికల ముందు ఇచ్చిన అన్నిహామీలను నెరవేరుస్తామని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో జరిగిన పిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా పోరాడుతుందని ప్రతినిత్యం సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, కనీసవేతనాల సలహాకమిటీ చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ కృషిచేస్తున్నారన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించిన ఘనత తమ యూనియన్‌దేనన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం వల్లనే బోనస్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్, ఐఎన్‌టీయూసీ రీజనల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, అబ్దుల్ రవూఫ్, బానోత్ కృష్ణ, మల్లిఖార్జున్, సంతోష్, చరణ్, జంపాల శ్రీనివాస్, సీహెచ్ అశోక్, టి.శ్రీనివాస్, శ్యాంవర్మ, అజిత్, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

**-బయ్యారం తహశీల్దారు నాగరాజు**

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):



మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికై ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేయనున్నట్లు బయ్యారం తహశీల్దారు సి.హెచ్ నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తహశీల్దారు జారీ చేసే కుపన్ల ద్వారా అందుబాటులో ఉన్న ఇసుక ర్యాంపుల నుండి ఉచితంగా ఇసుకను తెచ్చుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు సంబందిత పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈ లెటర్‌లు తప్పనిసరిగా తీసుకోని తహశీల్దారు కార్యాలయానికి వస్తే వారికి ఇసుక కూపన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు సూచించారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):



బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంద నాగరాజు, చెరుకుపల్లి నామణి-నర్సయ్య దంపతుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన మీసాల బుజ్జి, గౌరమ్మ, బాల్యం చంద్రమ్మ, బచ్చలి సునిత, పొదిల్ల మానసలకు నిత్యవసర సరుకులతో పాటు 25కేజీల బియ్యం, కూరగాయాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, నీలారపు సతీష్, బరిగెల ఉపేందర్, అలెక్స్, ప్రశాంత్, నాగరాజు, అనిల్, రాకేష్, అశోక్, గోపి, గణేష్, ముని, నవీన్, అఖిల్, సందీప్, సాయికుమార్, నవీన్, కృష్ణ, గణేష్, చంటి, సాయి, ప్రనీష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా

# అంగన్‌వాడీలో స్వేచ్ఛాయుత విద్య

**-చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి..**

**-మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-బూరుగుగూడెం, పంకెనలో అమ్మమాట అంగన్‌వాడీ బాట**

పలిమెల, జూన్ 13, ప్రభాతవార్త

అంగన్వాడీ సెంటర్లో 10నుండి 17వరకు జరిగే అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బూరుగూడెం, పంకెనలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివరాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ రాధిక రెడ్డి మాట్లాడారు. అంగన్వాడీ పరిధిలో ఉన్న ప్రతి లబ్ది దారుల ఇళ్లను సందర్శించి 2సంవత్సరాల నుండి



3సంవత్సరాల పిల్లలను గుర్తించి ప్రతి ఒక్కరిని అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీలో పిల్లలకు స్వీయ అనుభవంతో నేర్చుకోవడానికి అవకాశాలు కల్పించడం జరుగుతుంతని తెలిపారు. అంగన్వాడీ టీచర్స్‌కి హ్యాండ్ బుక్స్ ద్వారా నెల వారి సెలబస్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికీ తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించడానికి అవసరమైన బోధన సామాగ్రి కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా అంగన్వాడీ సెంటర్‌లో ప్లే మెటీరియల్ ఉందన్నారు. పిల్లలకు ఇంగ్లీషు మరియు తెలుగు కథలు పాటలు వివిధ అంశాలపై సంభాషణ ఆటలు, డ్రాయింగ్, కలరింగ్, ఆక్టివిటీస్ ద్వారా పిల్లలకు విద్యను చెప్పడం జరుగుతుందని, పిల్లలు సెంటర్లో ఆడుకోవడానికి భాషాభివృద్ధికి మరియు సాంఘిక భావోద్వేగా అభివృద్ధికి అవకాశం కల్పిస్తున్నారన్నారు. అలాగే పూర్వ పట్టణము లిఖిత వ్రాత నైపుణ్యాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారన్నారు. అంగన్వాడి సెంటర్ల పరిధిలోని లబ్ధిదారులు అందరు కూడా అంగన్వాడి సెంటర్‌లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరు కూడా ప్రైవేట్ స్కూల్ కి వెళ్లకుండా అంగన్వాడి సెంటర్‌కు పంపించాలని చెప్పడం జరిగిందన్నారు. అంగన్వాడి సెంటర్‌లో స్వేచ్ఛ పూరిత వాతావరణంతో పాటు వారికి అవసరమైన శారీరక మానసిక సాంఘిక అభివృద్ధిని అందించడం జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంకు స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ సమ్మయ్య, సూపర్ వైజర్ శివరాణి, టీచర్ శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం,పటిక పట్టివేత

**5గురిపై కేసు నమోదు : ఎస్సై రమేష్‌బాబు**

నెల్లికుదురు, జూన్ 13, ప్రభాతవార్త



నాటుసారాయి తయారికి ఉపయోగించే రూ.2లక్షల 50వేల విలువైన 25కింటాళ్ళ నల్లబెల్లంతోపాటు 5భస్తాల పటిక పట్టుకుని, 5గురిపై కేసు నమోదు చేసి, వాహానాన్ని స్వాధీనం చేసుకున్నట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.... మహబాద్ చుట్టుపక్కల గ్రామాలు, తండాల్లో సారాయి తయారికి విక్రయించడానికి బీదర్ నుండి అశోక్ లేలాండ్ వాహానంలో వస్తున్నారనే నమ్మదగిని సమాచారం మేరకు మండల కేంద్రం రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో వాహానాన్ని గుర్తించి అందులో పరిశీలించగా రూ.2లక్షల 50వేల విలువైన 25కింటాళ్ళ నల్లబెల్లంతోపాటు 5భస్తాల పటికను పట్టుకుని బాధ్యులైన 1) భూక్య అరుణ్ తండ్రి బిచ్యా బాబునాయక్ తండ 2) బదావత్ సుమన్ తండ్రి మంగిలాల్ వేమునూరు అద్రసికుంట తండ మహబాద్ 3) బానోతు గణపతి తండ్రి బిక్యా రాయకుంట తండ కాగ మరో ఇద్దరు పరారిలో ఉన్నారని వీరిలో 4) బానోతు రవీందర్ తండ్రి ఈర్య వీరారం తండ 5) కార్తిక్ మహబాద్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ వచ్చాక ఇంటికల నేరవేరింది

నెల్లికుదురు,జూన్ 13, ప్రభాతవార్త



కాంగ్రేస్ అంటేనే పేదల సంక్షేమాన్ని,అభివృద్ధి కోరుకునే పార్టీ అని, కాంగ్రేస్ వచ్చాక పేదోడికి స్వంత ఇంటికళ నేరవేరిందని మండలంలోని బోటిమీది తండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అద్యక్షులు గుగులోతు వీరన్న నాయక్ అన్నారు. శుక్రవారం తండాలో ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకోవడానికి ఎంపికై, ఎమ్మెల్యే డా.మురళీనాయక్ చేతుల మీదుగా మంజూరి పత్రాలు తీసుకున్న లబ్దిదారులు 7గురికి సంబందించిన ఇండ్ల నిర్మాణం కొరకు స్దానిక పంచాయతీ కార్యదర్శి చక్కల ప్రవీణ్,హౌసింగ్ ఏఈ అనీల్‌తో పాటు పలువురు గ్రామస్తులతో కలిసి నిర్మాణ పనులను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బానోతు వీరన్న,వాంకుడోత్ బిక్క్య,కిషన్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా అనుమతి

**తహశీల్దార్ రమేష్ బాబు**

నర్సింహులపేట,జూన్13.. ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణా అనుమతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలం మొత్తంలో 419 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 271 ఇండ్లకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఇసుక రవాణా ఖర్చులను లబ్దిదారులే భరించవలెనని రవాణాకు మాత్రమే అనుమతిని ఇచ్చిందని ఇసుక ఉచితమేనన్నారు. లబ్దిదారులు మంజూరైన పత్రంతో పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్, ఎంపీడీవో సిఫారసు లేకతో తహశీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ నెంబర్లను సమర్పించినచో కూపన్ జారీచేస్తామని అన్నారు. ప్రభుత్వ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిషేధిత గడ్డి మందుల పట్టివేత

**-ఆరుగురిపై కేసు నమోదు..**

**-కాటారం మండలంలో సంచలనంగా మారిన వ్యవహారం**

కాటారం/మహముత్తారం, జూన్ 13, ప్రభాతవార్త



మహముత్తారం, కాటారం మండల గ్రామాలలో నకిలీ ప్రత్తి విత్తనాలను మరియు నిషేదిత గ్లైఫోసైట్ గడ్డి మందులను అమ్ముతున్న సమాచారం మేరకు అడవి ముత్తారం ఎస్సై పి మహేందర్ కుమార్ మరియు వారి సిబ్బందితో, మండల వ్యవసాయ అధికారి బి. అనూష సంయుక్తంగా రెండు మండలాలలో దాదులు నిర్వహించి, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా పత్తిపాడు (మండలం) ఘనీకపూడి (గ్రామం)కు చెందిన 1.అచ్చ హన్మంతరావు, 2. కాటారం మండలానికి చెందిన బొమ్మ సమ్మిరెడ్డి, లావణ్య ఎరువుల దుకాణం, కాటారం, 3. కొయ్యూరు మండలం, పాత రుద్రారం గ్రామంకు చెందిన, జాడి సమ్మయ్య, 4. మహాముత్తారం మండలం నల్లగుంట మీనాజీపేట గ్రామానికి చెందిన చీర్ల సతీష్, 5.కాటారం గ్రామానికి చెందిన బొమ్మన వెంకటస్వామి, 6.కందుల కోటేశ్వర్ రావు కొత్తపల్లి గ్రామం కాటారం మండలం అను వారి పైన కేసు నమోదు చేయడం జరిగినదని తెలిపారు. మరియు వారి వద్ద నుండి సుమారు రూ.5,06,250/ విలువ గల 202.5 కేజిల నకిలీ ప్రత్తి విత్తనాలను, మరియు సుమారు రూ.1,20,000/విలువ గల నిషేదిత 300 లీటర్ల గ్లైఫోసేట్ కలుపు మందును స్వాధీన పరచుకొని, మండల వ్యవసాయ అధికారి జి.అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం సిఐ నాగార్జున రావు తెలియజేశారు. ఈ విధంగా ఎవరైనా నకిలీ ప్రత్తి విత్తనాలను కలిగి ఉన్న, అమ్ముతున్నారని తెలిసిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా మరియు అట్టి వ్యక్తుల పైన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు సన్మానం

నెల్లికుదురు, జూన్ 13, ప్రభాతవార్త



జేఈఈ అడ్వాన్స్ మెన్సులో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బానోతు సోమన్న రాష్ట్ర స్థాయిలో 1446 ర్యాంక్ సాధించి ప్రతిభ కనపర్చగా, డైట్‌సెట్‌లో మరో విద్యార్థి పరమేశ్వరీ ప్రతిభ కనపర్చారు, ఈ క్రమంలో శుక్రవారం ప్రతిభ కనపర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,ఇంటర్ బోర్డు డిప్యుటి సెక్రెటరి ఖాదర్ షరీఫ్‌లు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీను, కవిరాజు, రఘురాం, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుధాకర్,మహేందర్,రామ్మూర్తి,బాబు,యాకన్న,సతీష్,అనీల్ కుమార్,సుభాష్‌లతో పాటు అధ్యాపకేతర బృందం సైదా,ప్రదీప్,లక్ష్మన్,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ 10వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు

నెల్లికుదురు,జూన్ 13, ప్రభాతవార్త

ఈ విద్యాసంవత్సరానికిగాను ఓపెన్ 10వ తరగతితోపాటు ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభం అవుతున్నట్లు ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ జీవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యలో బడిమానేసిన వారు,రెగ్యులర్‌గా చదువుకోవడానికి వీలుకాని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,అడ్మిషన్లు ఆగష్టు 12 వరకు కొనసాగుతాయని సూచించారు. వివరాల కొరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ సెల్ నెం: 9908234819,9701575227ను సంప్రదించాలని సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

**విద్య, వైద్యం, ఆరోగ్యం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**ప్రతి మహిళ స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలలో సభ్యురాలుగా చేరాలి**

**దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది :**

**మంత్రి దానసరి అనసూయ ( సీతక్క)**

*కొత్తగూడ జూన్ 13 ప్రభాతవా*

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ పిల్లలకు అక్షర అభ్యాసం, గోవిందాపురం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసీడింగ్ కాపీల శుక్రవారం పంపిణీ చేశారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం తమ బాధ్యత అన్నారు. గత 10 సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు నిర్మించే పథకం ఎవరు ప్రవేశపెట్టలేదని ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది ఇందిరమ్మ పథకం అని మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక మహిళా బృందాలలో సభ్యురాలుగా ఉన్నవారికి వడ్డీ లేని రుణాల ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలని కుటుంబానికి చేయూతగా ఉండాలని కోరారు. ఇప్పటికే మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామ ఐక్య సంఘాలకు మహిళ పొదుపు సంఘాలకు బస్సు రుణాలు, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మంజూరు, వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ కోసం మహిళల సంఘాలకు జతకు 75 రూపాయల చొప్పున అందించి అటు వారి ఆర్థిక అభివృద్ధి ఇటు పిల్లలకు చదువుతను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు నిర్మాణం ఉండగా ఏజెన్సీ ప్రాంతమైన మన జిల్లాకు మరిన్ని కలిపి రావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు పొందాలని ఆమె కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగానే ప్రతి అంగన్వాడి కేంద్రానికి పౌష్టిక ఆహారం అందిస్తూ ఎగ్గ బిర్యానీ నూతన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు అత్యధిక శాతం పెంచిన ప్రభుత్వం మనదే అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజ్ , పాకాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాల కొత్తగూడం గంగారం వరకు రైతులకు సాగు నీరును ఇవ్వడం కోసం ప్రత్యేక కార్యచరణ చురుకుగా కొనసాగుతుందని తెలిపారు.అంతకుముందు మండలంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గోవిందాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. బోయ రజిత శ్రీను, దంపతుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ప్రత్యేక అధికారి సురేష్, గంగారం కొత్తగూడా మండలాల తహసిల్దారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పోలీస్ సిబంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## విద్యార్థుల కొరకు స్వంతంగా స్కూల్ వ్యాన్ ఏర్పాటు

**రాజనపల్లి ప్రభుత్వ పాఠశాల పంతుళ్ల ఔదార్యం**

*గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా ఒక పక్క ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుండగానే కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా తమ వంతు కృషి చేస్తున్నారు. స్వంతంగా డబ్బు ఖర్చు చేసేందుకు కూడా వెరవకుండా విద్యార్థులను తమ పాఠశాలలకు ఆకర్షించే యత్నాలు చేస్తున్నారు. గూడూరు మండలంలోని కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఇలాంటి చర్యల్లో ఆదర్శంగా నిలుస్తున్నారు. అందులో మండలంలోని రాజనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కూడా ఒకటి. ఈ సంవత్సరం తమ పాఠశాలకు వస్తున్న విద్యార్థుల సంఖ్య తగ్గకుండా, అదే విధంగా కొత్త విద్యార్థులు అడ్మిషన్ తీసుకునే విధంగా తమ వంతు ప్రయత్నాలకు తెరలేపారు. ఇందులో భాగంగా ఏకంగా తమ స్వంత డబ్బు వెచ్చించి విద్యార్థులకు ఒక స్కూల్ వ్యాన్ ఏర్పాటు చేసారు. గ్రామ శివారులోని తండాల నుండి వచ్చే విద్యార్థులను ఈ వ్యాన్‌లో పాఠశాలకు తరలించేందుకు గురువారం నుండి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా పాఠశాల ఉపాధ్యాయుడే ఈ స్కూల్ వ్యాన్ డ్రైవర్‌గా కూడా వ్యవహరించడం గమనార్హం! వ్యాన్ కొనుగోలు కొరకు ఉపాధ్యాయుడు ఎండి యాకుబ్ ఎక్కువ మొత్తం తన స్వంత డబ్బు ఖర్చు చేయగా హెచ్‌ఎం రాంలాల్‌తో పాటు మిగతా ఉపాధ్యాయులు కూడా తలా కొంత మొత్తం వ్యాన్ కొనుగోలు కొరకు కొంత డబ్బు వెచ్చించారు. ఉపాధ్యాయుడు యాకుబ్ స్వయంగా వ్యాన్ నడుపుతు తండాల నుండి విద్యార్థులను పాఠశాలకు తరలిస్తున్నారు. గతంలో కూడా ఈ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చు వెచ్చించి ప్రోత్సాహకాలుగా అందించడం జరిగిందని, స్కూల్ కాంపౌండ్ వాల్‌కు ప్రత్యేక పెయింటింగ్‌లు వేయించడం జరిగిందని హెచ్‌ఎం తెలిపారు. ప్రస్తుతం తమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 80కి చేరిందని తెలిపారు. విద్యార్థులను సర్కారు బడికి రప్పించేందుకు ఏకంగా తమ స్వంత ఖర్చులతో ఒక స్కూల్ వ్యాన్‌నే ఖరీదు చేసి ఉపయోగిస్తున్న రాజనపల్లి పాఠశాల ఉపాధ్యాయులను పలువురు అభినందిస్తున్నారు. ఇలాంటి అంకితభావంతో విధి నిర్వహణ చేస్తున్న ఉపాధ్యాయులను ఉన్నతాధికారులు కూడా అభినందించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






## విద్యార్థులకు అక్షరాభ్యాసం

*గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త*

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తీగలవేణి, మచ్చర్ల, అయోధ్యాపురం, గూడూరు స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఆయా హెచ్‌ఎంలు లక్షరాభ్యాసం చేయించారు. ఇందులో భాగంగా మండలంలోని బోడచక్రుతండా, అయోధ్యాపురం ప్రాథమిక పాఠశాలల్లో ఎమ్మీఓ రవికుమార్ ఒకటవ తరగతి విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల అక్షరాలు పలకలపై రాయించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ వేడుకల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## అంబులెన్స్‌లో ప్రసవం

*గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త*

పురుటి నొప్పులతో భాధపడుతున్న నిండు గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో నొప్పులెక్కువకావడంతో 108 అంబులెన్స్ సిబ్బందే మార్గమధ్యంలో ఆమెకు సాధారణ సుఖ ప్రసవం చేయించారు. ఆమెకు పండంటి మగబిడ్డ జన్మించాడు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గుండెంగ శివారు నల్లబోడుతండాకు చెందిన గర్భిణి బానోతు ఐశ్వర్యకు గురువారం రాత్రి పురుటి నొప్పులు రావడంతో 108కి కాల్ చేసారు. దీంతో గూడూరు సిహెచ్‌సి నుండి వెళ్లిన 108 అంబులెన్స్‌లో ఐశ్వర్యను ప్రసవం కొరకు సిహెచ్‌సికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమెకు పురుటి నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అంబులెన్స్ సిబ్బంది లలిత, పాషాలు చాకచక్యంగా అవసరమైన చికిత్స అందించి సాధారణ ప్రసవం జరిపించారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉండగా వారిని గూడూరు సిహెచ్‌సికి తరలించి అడ్మిట్ చేసారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త*

మండలంలోని గూడూరు, అయోధ్యాపురం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో నిర్వహణ పనులు చేపడుతున్నందున ఈనెల 14న (శనివారం) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సంబంధింత ఎఇలు తెలిపారు. వినియోగదారులు ఈ విషయం గమనించి సహకరించాలని వారు కోరారు.

## రైతు భరోసా కొరకు ధరఖాస్తు చేసుకోండి

*గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త*

మండలంలో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ కోరారు. ఈనెల 5 వరకు కొత్తగా పాస్‌బుక్స్ పొందిన వారు ఇందుకు అర్హులని తెలిపారు. రైతులు తమ పట్టదారు పుస్తకాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్‌పాస్‌బుక్ జిరాక్సు ప్రతులను ధరఖాస్తు ఫారమ్‌తో జతచేసి ఈనెల 20వ లోగా ఆయా ప్రాంతాల్లోని ఎఇఓలకు అందజేయాలని కోరారు.

## మున్సిపాలిటీ కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటి లో పనిచేసే కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులకు వైద్యాధికారులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పలువురికి వైద్య పరీక్షల అనంతరం పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, రషీద్, వైద్య సిబ్బంది విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## అటవీ వ్యవసాయంతో అధిక లాభాలు

### - శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అటవీ వ్యవసాయంలో రైతులు చొరవ చూపి శ్రీగంధం, మామిడి, సీతాఫలం,వెదురు,అల్లనేరేడు తదితర వృక్ష సంపద పెంపకం చేపట్టి, అధిక లాభాలను గడించాలని అటవీ వ్యవసాయ విభాగం శాస్త్రవేత్త డాక్టర్.టి.చైతన్య తెలిపారు. ఆమె శుక్రవారం మీదికొండ గ్రామ రైతులకు అటవీ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. తర్వాత రైతులకు షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక ఆర్థిక సహాయంతో మామిడి, సీతాఫలం, వెదురు ,నేరేడు తదితర మొక్కలు మరియు స్ప్రేయర్లు, కొమ్మలను కత్తిరించే సెకేచర్లను రైతులకు అందజేశారు. వాతావరణ మార్పుల వలన కలిగే నష్టాలను అటవీ వ్యవసాయంతో తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పెంచి అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఏ.వి రామాంజనేయులు, ప్రధాన శాస్త్రవేత్త, అటవీ వ్యవసాయ విభాగం వారు కూడా అటవీ వ్యవసాయం వలన కలిగే లాభాల గురించి వివరించారు.అటవీ వ్యవసాయమంటే చెట్ల మధ్య వ్యవసాయమని, చెట్లను పెంచడంతో పాటు వాటి మధ్య ఖాళీ స్థలములో పంటలు వేసుకొని, వాటితో పాటు పశువులను పెంచుకోవచ్చున్నారు. రైతులు చెట్లు, పంటలు మరియు పశుసంపదను అనుసంధానం చేయడము వలన వాటి నుండి సుస్థిర ఆదాయము పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.బి అనిల్ కుమార్ మాట్లాడుతూ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో వృక్షాల ప్రాముఖ్యతను వృక్షో రక్షిత రక్షితహ అను సామెత ద్వార వివరించారు. వృక్షాలను మనం రక్షిస్తే, వృక్షాలు మనల్ని రక్షిస్తాయన్నారు. మంచి సమతుల్య వాతావరణం కొరకు అటవీ విస్తీర్ణం 33 శాతం ఉండాలని, మారుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని అధిగమించాలంటే అటవీ వ్యవసాయం చేపట్టాలన్నారు. శాస్త్రవేత్తలు రమేష్ మరియు మధుశేఖర్ ప్రసంగించారు. షెడ్యూల్డ్ కులాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటీఎంల వద్ద ప్రజలను మోసంచేస్తున్న నిందితుడి అరెస్ట్

### -డబ్బుల డ్రా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :







ఏటీఎంల వద్ద ప్రజల దృష్టిని మరల్చి ఏటీఎం కార్డులను మారుస్తూ మోసంచేస్తూ డబ్బులను దొంగిలించిన నిందితుడిని జనగామ పోలీసులు అరెస్టుచేశారు. ఈసందర్భంగా ఫిర్యాదిదారుడు జనగామ జిల్లా మచ్చుపహాడ్ మండలం సూర్యబండతండా గ్రామానికిచెందిన భూక్యభాస్కర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితుడిని అరెస్టును శుక్రవారం సాయంత్రం జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనగామ ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్ నిందితుడి అరెస్ట్‌నుచూపారు. అనంతరం ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్ నిందితుడి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడుజిల్లా ఈపూర్ మండలం ఇనుమెల్ల గ్రామానికి చెందిన ముల్లముడి వెంకట కోటేశ్వరరావు (24) అనే నిందితుడు ఇంటర్ చదువుతున్న సమయంలో ఇంట్లో డబ్బులు తీసుకెళ్లి ఫోన్‌కొనుగోలుచేసి ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లు పెట్టి దానికి అలవాటుపడిపోయాడని, డబ్బులుసరిపోక ఇంటినుంచి పారిపోయి పనిచేయడం చేతకాక సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో యూట్యూబ్‌లో ఎటీఎంను ఖాతాదారుల నుంచి ఎలాదృష్టి మరల్చాలో చూసి ఏటీఎం దగ్గరలో వేచి ఉండి ఎటిఎం వద్ద డబ్బులు తీయరానివారితో మాటలు కలిపి వారు డబ్బులు తీసే క్రమంలో వారిపిన్‌నంబర్ తెలియకుండా చూసి వారి ఎటీఎంను మార్చి అతనివద్ద ఉన్న ఏటీఎంను వారికి ఇచ్చి వేరే ఏటీఎంలలో, పెట్రోల్‌బంకులలో డబ్బులు విత్‌డ్రా చేయడం మొదలుపెట్టాడన్నారు. ఈక్రమంలోనే మొదటగా 2019లో సత్తెనపల్లిలో, కారెంపూడి తరువాత హైదరాబాద్ నాంపల్లి, విజయవాడ ప్రకాశం జిల్లాలో కనిగిరి ఆతరువాత క్రిష్ణ జిల్లాలో, నల్గొండ కేసులలో చిలకపూడి జైలుకు కూడా వెళ్లాడన్నారు. అతరువాత నిజామాబాద్, 2024లో వరంగల్ మట్టెవాడ, రామచంద్రాపురం జోగిపెట, గజ్వేల్, షాద్‌నగర్ కేసులలో సంగారెడ్డి జైలులో, పరకాల సబ్‌జైల్‌లో మూడునెలలు ఉన్నాడన్నారు. తిరిగి మే నెల20న బయటకు వచ్చి నేరాలు చేయడం మొదలుపెట్టాడన్నారు. ఈసందర్భంగా కరీంనగర్‌లో 40వేలు, జనగామలో 27వేలు, సిద్దిపేటలో 1.46లక్షలు, కొత్తగూడెంలో 23వేలు, భద్రాచలంలో 90వేలు, హైదరాబాద్ కూకట్‌పల్లిలో రూ.50వేలు మొత్తం 3.76లక్షలు ప్రజలను మోసంచేసి దొంగిలించాడన్నారు. ఈ డబ్బులను సొంత అవసరాలకు వాడుకొని మిగతా డబ్బులను క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టాడన్నారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు కాగా, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు ఏసీపీ పండరిచేతన్ నితిన్ ఐపీఎస్, సీఐ పి.దామోదర్‌రెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం ఎస్ఐ ఎం.భరత్ తన సిబ్బందితో కలిసి జనగామ పట్టణంలోని ఏటీఎంల వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా నిందితుడు జనగామ బస్టాండ్ రోడ్డు వైన్స్ పక్కన గల ఎస్‌బీఐ ఏటీఎంవద్ద అనుమానాస్పదంగా ఉండగా ఎస్ఐ భరత్ తన సిబ్బందితో పట్టుకొని అతడిని విచారించగా అతనుచేసిన నేరంను ఒప్పుక్నుట్లు తెలిపారు. వెంటనే నిందితుడిని జనగామ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, నిందితుడి నుంచి పదివేల రూపాయల నగదు, 9 ఎస్‌బీఐ ఏటీఎం కార్డులు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్ల బి.కరుణాకర్, ఎన్.సాగర్, జె.మహేందర్, ఎండి.సాల్మన్, కె.సుమన్, రాజేష్‌లు సీపీ అభినందించినట్లు తెలిపారు. ప్రజలు ఏటీఎంల వద్ద డబ్బులు డ్రాచేసే సమయంలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులచే మోసపోకుండా పోలీసులకు సమాచారం అందించాలని, అదేవిధంగా డబ్బులు డ్రా చేసిన తరువాత తమ ఏటీఎం కార్డులను సరిచూసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వంద డయల్‌కు కాల్‌చేయాలని తెలియచేశారు.

## ఈవీఎం గోదాం పరిశీలన

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, జూన్ 13 ప్రభాతవార్త :



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా భద్రతా నమోదుపుస్తకం, సీసీకెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. ఈవీఎం వీవీప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలుచేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ పార్టీల నాయకులు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంటలో ఔషధ మొక్కలు

### - కలెక్టర్ అనుమతి పొందిన ఆయుష్మ శాఖ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



బతుకమ్మ కుంటలో ఔషధ మొక్కలు నాటేందుకు ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను శుక్రవారం కలిసి ఔషధ మొక్కల విశిష్టతను వివరించారు. ఈసందర్భంగా మెడికల్ ప్లాంట్స్ గురించి వివరించి సింధూరి మొక్కను కలెక్టర్‌కు అందించినట్లు తెలిపారు. అనంతరం బతుకమ్మ కుంట చుట్టూ మెడికల్ ప్లాంట్స్ ఔషధ మొక్కలు నాటడానికి కలెక్టర్ సమ్మతించారన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ ఆయుర్వేద పరిషత్ నుండి డాక్టర్ సురేష్, డాక్టర్ అంజిరెడ్డి, హోమ్ డిపార్ట్మెంట్ డాక్టర్ అనురాధ, డాక్టర్ మమత, డాక్టర్ హారిక, డాక్టర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే అధిక దిగుబడులుకృషి

### విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త మాలతి


నర్సింహులపేట,జూన్13.. ప్రభాతవార్త:



అవగాహనతోనే అధిక దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త మాలతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పంటల సాగుపై అవగాహన కల్పించారు. యూరియా అధిక వినియోగంతో ఆమ్ల తత్వం పెరిగి భూమిలోని సూక్ష్మ జీవులు నశిస్తాయని, ఎరువులను మోతాదుకు మించి వేయవద్దని చెప్పారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం,పరిష్కార మార్గాలు తెలుసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని మరియు రసీదులు జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని ఆదికృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక నెంబర్ ను రైతులు తమ పేరు మరియు ఫోన్ నెంబర్ తో అనుసంధానం చేయించు కోవాలని సూచించారు. మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్,కిషోర్ కుమార్, ఉద్యాన వన అధికారి మానస,వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్ చంద్ర,కళ్యాణి,రైతులు తదితరులు పాల్గొన్నారు.
















# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం

### హనుమకొండ జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర నేతలు

### ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల

### శ్రీనివాస్ మహాసభలో పలు తీర్మానాల ఆమోదం

*జూన్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) లక్ష్యమని జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్ తోనే సాధ్యమైందని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు. సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యూజెఎఫ్ తృతీయ జిల్లా మహాసభ టీ.వీ రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం టీడబ్ల్యూజెఎఫ్ పోరాటాలు చేస్తున్నదని అన్నారు. భవిష్యత్తులోనూ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడమే కాకుండా జర్నలిస్టు పక్షాన ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యంరాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం సాధ్యమని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులకు టిడబ్ల్యూజెఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పట్టణ స్థాయి జర్నలిస్టులతో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం టిడబ్ల్యూజెఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. నివేశన స్థలాల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. సంతాప తీర్మానం మహాసభలో సంతాప తీర్మానాన్ని దామెర రాజేందర్ ప్రవేశపెట్టారు. ఇటివల మృతి చెందిన ఐఎఫ్ డబ్ల్యుజే నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ విక్రమ్ రావుతో పాటు టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి బాల్నే తిలక్ బాబు, జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు నాయకపు సుభాష్ (ఆంధ్రజ్యోతి), శంకర్ (ప్రజాపక్షం)లతో పాటు ఇటివల వివిధ కారణాలతో మృతిచెందిన జర్నలిస్టులకు, గురువారం దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసిన విమాన ప్రమాదంలో మృతిచెందిన ప్రయాణికులకు, మెడికల్ విద్యార్థులకు టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా మహాసభ సంతాపం ప్రకటిస్తుందనే నిర్మాణాన్ని ప్రవేశపెట్టారు. మహాసభలో ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పలు తిర్మాణాలు ఆమోదించిన మహాసభ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ రూ. 20 వేల పెన్షన్ ఇవ్వాలని, నివేశన స్థలాల, శిక్షణా తరగతులు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ తదిత అంశాలపై మహాసభ నిర్మాణాలను ఆమోదించింది. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా టీ.వీ.రాజు,ప్రధాన కార్యదర్శిగా అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మండ రాజేష్, ఈర్ల తిలక్ లను మహాసభ ఎన్నుకుంది. కార్యవర్గ సభ్యులుగా కొండ్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మరుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం.ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజులను ఏకగ్రీవంగా నియమించారు. దీంతోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్ లను ఆమోదించారు. హనుమకొండ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు. మహాసభలో టిడబ్ల్యూజె జాతీయ కార్యదర్శి ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.







# వ్యవసాయ పరిశోధన కార్మికుల సమ్మె

### ఔట్సోర్సింగ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

### కాంట్రాక్టర్ ను తొలగించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*జూన్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆర్ ఏ ఆర్ ఎస్ వరంగల్ లో పనిచేస్తున్న కార్మికులను కాలేజీ ఔట్సోర్సింగ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇచ్చి నింపాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. శుక్రవారం ఏడిఆర్ చాంబర్ ను సిఐటియూ ఆధ్వర్యంలో ఐదు గంటల పాటు ముట్టడించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను ప్రస్తుతం పని చేస్తున్న వారితో నింపాలని, కాంట్రాక్టర్ను తొలగించాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారుఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రాంతీయ పరిశోధన కేంద్రం వరంగల్ లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని కాదని ఇటీవల కాంట్రాక్టర్ మహేష్ 20 మందిని బయట వ్యక్తులను డబ్బులు తీసుకొని ఔట్సోర్సింగ్ పోస్ట్ ల్లో నింపారని తక్షణమే వారిని తొలగించి వారి స్థానంలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ప్రాధాన్యత క్రమంలో తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. ఏండ్ల తరబడి వ్యవసాయ పనులను చేస్తున్న కార్మికులను కాదని కాలేజీలో వాచ్ మేన్, స్వీపర్ పోస్టుల్లో బయట వ్యక్తులను ఎందుకు నియమించారో విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పేద కార్మికులకు అన్యాయం చేస్తున్న కాంట్రాక్టర్ను తొలగించి ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు..ఏడిఆర్ ఉమారెడ్డి తో చర్చలుఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులను కార్మికులను ఏడిఆర్ ఉమారెడ్డి చర్చలకు ఆహ్వానించారు. మంగళవారం వరకు సమస్యను పరిష్కారం చేస్తానని, విచారణ చేసి ప్రస్తుతం పని చేస్తున్న వారికి న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆందోళన విరమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు ఎస్ రఘు, నమసాని రమాదేవి, గొల్ల సునీత,లింగయ్య,బాలు ముంజ మంజుల,సరిత, ఎస్ సులోచన,లింగం లలిత లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.






# సమగ్ర భూగర్భ మురుగునీటి వ్యవస్థ పటిష్టమైన అమలు ద్వారానే సురక్షితమైన ప్రజాజీవనం కొనసాగుతుంది

### ఆచార్య గడ్డం భాస్కర్

*జూన్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వరంగల్ అభివృద్ధి విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగంగా సమగ్ర భూగర్భ మురుగునీటి వ్యవస్థ ప్రాముఖ్యత గురించి స్థానిక మాస్టర్ జి కళాశాలలో క్రియేట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షత వహించిన ఆచార్య గడ్డం భాస్కర్ మాట్లాడుతూ సమగ్రమైన భూగర్భ మురుగునీటి వ్యవస్థ, ప్రాముఖ్యత, ఎదురయ్యే ఆటంకాలు, తాత్కాలిక ప్రజల ఇబ్బందులు, దీర్ఘకాలిక ప్రయోజనాలు, సాంకేతిక సమస్యలు, పరిపాలన సౌలభ్యం గురించి సాంకేతిక నిపుణులు, మేధావులు, సామాజిక విశ్లేషకులు అందించే సమాచారంతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ప్రయోజనాలను ప్రజలకు అందించాలనే కృతనిచ్చేయంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు రిటైర్డ్ ఎస్ ఈ ,ఎం. రాజేశ్వరరావు మాట్లాడుతూ భూగర్భ మురుగునీటి వ్యవస్థ గురించి 1979లోనే సర్వే చేసినామని అప్పుడు వరంగల్ పరిధి, జనాభా తక్కువగా ఉండేదని కానీ ఇప్పుడు పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న ప్రజల డిమాండ్లకు అనుగుణంగా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ మధ్యన తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలుపరచడానికి ఖఇన్ ప్రిన్సిపాల్ ఖి గా 417 కోట్ల రూపాయలకు 2024 నవంబర్ 17న అప్రూవల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టును పటిష్టంగా అమలుపరచడానికి ప్రత్యేకంగా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ, మరియు సాంకేతిక నిపుణుల నియమించి పర్యవేక్షి ంచాలని, డిజిటల్ సాంకేతిక త, గూగుల్ మ్యాపింగ్ కంటే ఫీల్డ్ సర్వే, ప్రత్యక్షంగా నిపుణుల కమిటీ పర్యవేక్షణలో జరిగినప్పుడు మాత్రమే గరిష్ట ప్రయోజనాలు పొందటానికి అవకాశాలు ఉంటుందని వివరించారు. ఈ ప్రాజెక్టు అమలకు దాదాపు నాలుగు సంవత్సరాల కాలం పడుతుందని ప్రజల తాత్కాలిక ఇబ్బందులను కనిష్ట స్థాయిలోనే పరిష్కరించి అమలు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు అమలుకు ఎదురయ్యే అనేక సవాళ్లను అధిగమించడానికి సరియైన విధంగా పరిశోధన, పర్యవేక్షణ, ప్రణాళికాయుతమైన ఆచరణ ద్వారానే సాధ్యమైన సమగ్ర భూగర్భ మురుగునీటి వ్యవస్థ ప్రజలకు ఉపయోగపడే విధంగా రూపాంతరం చెందుతుందని, క్రియేట్ స్వచ్ఛంద సంస్థ ప్రజలకు ఉపయోగపడే సభలు, సమావేశాలు మరిన్ని జరపాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్, ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణంలో అనేక సాంకేతిక పరమైన అంశాలు ఉన్నందున మురుగునీటి కాలువల నిర్మాణం మధ్యలో డిస్కనెక్ట్ కాకుండా ఎస్టిపి వరకు కొనసాగడం అత్యంత ఆవశ్యమని తెలిపారు. వీటి అమలుకు ఉన్నతమైన విలువలతో కూడిన లీడర్షిప్ కావాలని, ఇప్పుడు రా మురుగు కాలువల వల్ల అనేక దుష్ఫలితాలు, అనారోగ్య పరిస్థితులు, పందుల విహారం వలన కలిగే అనర్థాలు, కలుషితమైన వాతావరణం లాంటివి ప్రజా జీవనం మీద పడకుండా ఆరోగ్యవంతమైన సౌకర్యవంతమైన జీవనాన్ని కొనసాగించడానికి ఈ ప్రాజెక్టు తోడ్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపకులపతి ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, ఆచార్య కే విజయ్ బాబు, మాస్టర్ జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రూలా రామ్, వైద్యం రాజగోపాల్, రాజేందర్ కుమార్, బండా వివేకానందం పాల్గొన్నారు.

